

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 22 నవంబరు 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 270


# మాఫియామల్లు!

- కౌన్సిలర్లే బ్రోకర్లుగా జోరుగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహణ
- గుట్కా-మట్కాలతో నెలకు రూ.50 కోట్ల వ్యాపారం
- ప్రొద్దుటూరును భూకబ్జాలకు అడ్డాగా మార్చిన ఘనుడు
- పోలీసుల వద్ద కూడా ట్యాక్స్ వసూలు చేస్తున్న ఆదర్శనేత
- ఎమ్మెల్యే నేతృత్వంలో అక్రమాలకు అడ్డాగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ!

నరరూప రాక్షసుడు రాచమల్లు



4

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కడప)

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రం యూనిట్‌గా చేసుకొని అడ్డగోలుగా దోచుకుంటుంటే ఆయనను ఆదర్శంగా తీసు కొని ముందుకు సాగుతున్నారు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. నరరూప రాక్షసుడు ఎలా ఉంటాడని చిన్నపిల్లలు ప్రశ్నిస్తే శివప్రసాదరెడ్డి ఫోటో చూయిస్తే సరిపోతుంది. ఇళ్లపట్టాలకు సంబంధించి తమ అవినీతిని బట్టబయలు చేస్తున్నాడన్న అక్కసుతో తెలుగుదేశం పార్టీకి చెందిన బిసి నేత, జిల్లా అధికార ప్రతినిధి నందం సుబ్బయ్యను అతిదారుణంగా హతమార్చిన కిరాతకుడు రాచమల్లు. తమకు అడ్డువచ్చిన వారిని హతమార్చడానికి కూడా వెనుకాడని ఈ కసాయి గత మూడున్నరేళ్లలో వందలకోట్లరూపాయలు పాపపు సొమ్ము పోగేశాడు.



మీ మంత్రులకే నమ్మకంలే..

## ప్రజల ప్రాణాలకు భరోసా ఎలా?

7

తిరుపతి, కుప్పం ఘటనలపై లోకేష్ ఆవేదన



8

## వ్యాపారవర్గాలపై కక్షగట్టిన జగన్‌రెడ్డి

టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండీ రాకేశ్



## శ్మశానాలనూ వదలని వైసిపి పిశాచాలు

- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి
- చంద్రబాబు నాయుడు ఆవేదన

వివరాలు 7 లో



బాబుకు బైబై చెప్పడం

## బాబాయిని లేపేసినంత ఈజీ కాదు జగన్‌రెడ్డీ!

- ఆర్‌బిఐ నివేదికతో మీ బతుకు బట్టబయలు
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్

వివరాలు 6 లో

# మహాపురుషుడి మైలురాళ్లు



## మొదటి హ్యాట్రిక్ హీరో

తెలుగు చలన చిత్ర చరిత్రలో సంసారం, పాతాళభైరవి, మల్లీశ్వరి లాంటి వరుస హిట్ చిత్రాలతో మొదటి హ్యాట్రిక్ సాధించిన కథానాయకుడు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### ఉపాధ్యాయులకు మెరుగైన శిక్షణ

బోధనా ప్రమాణాలు మెరుగుపరచడం కోసం B.Ed., D.Ed. కోర్సు 1 సం॥ నుండి 2 సం॥, భాషా పండితుల కోర్సు 6 నెలల నుంచి 1 సం॥ పెంచారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



సంఘం శరణం గచ్ఛామి అన్న బుద్ధ భగవానుని
సూక్తి నుండే తెలుగుదేశం సిద్ధాంతం
'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు' అయ్యింది
#100YearsOfNTR #NTRLivesOn




ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి
135
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏ జీతాల మరియు ఉద్యోగ సమస్యలు పరిష్కరిస్తాం.
నేడు
వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ప్రభుత్వ ఉద్యోగులను నిర్వీర్యం చేశారు. వీఆర్‌ఏ, వీఆర్‌ఓలను గాలికొదిలేశారు.
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

# మాఫియా సామ్రాజ్యాధినేత రాచమల్లు!

- కౌన్సిలర్లే బ్రోకర్లుగా జోరుగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహణ
- గుట్కా-మట్కాలతో నెలకు రూ.50 కోట్ల వ్యాపారం
- ప్రొద్దుటూరును భూకబ్జాలకు అడ్డాగా మార్చిన ఘనుడు
- పోలీసుల వద్ద కూడా ట్యాక్స్ వసూలు చేస్తున్న ఆదర్శనేత
- ఎమ్మెల్యే నేతృత్వంలో అక్రమాలకు అడ్డాగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ!

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కడప)

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రం యూనిట్‌గా చేసుకొని అడ్డగోలుగా దోచుకుంటుంటే ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నారు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. నరరూప రాక్షసుడు ఎలా ఉంటాడని చిన్నపిల్లలు ప్రశ్నిస్తే శివప్రసాదరెడ్డి ఫోటో చూయిస్తే సరిపోతుంది. ఇళ్లపట్టాలకు సంబంధించి తమ అవినీతిని బట్టబయలు చేస్తున్నాడన్న అక్కసుతో తెలుగుదేశం పార్టీకి చెందిన బిసి నేత, జిల్లా అధికార ప్రతినిధి నందం సుబ్బయ్యను అతిదారుణంగా హతమార్చిన కిరాతకుడు రాచమల్లు. అసాంఘిక కార్యకలాపాలకు ప్రొద్దుటూరును అడ్డాగా మార్చుకొని ఏకంగా మాఫియా సామ్రాజ్యాన్నే ఏర్పాటుచేసుకున్నాడు. తమకు అడ్డువచ్చిన వారిని హతమార్చడానికి కూడా వెనుకాడని ఈ కసాయి గత మూడున్నరేళ్లలో వందలకోట్లరూపాయలు పాపపు సొమ్ము పోగేశాడు. బంగారం వ్యాపారానికి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రొద్దుటూరు ఇప్పుడు బెట్టింగ్‌కు, గుట్కా-మట్కాలకు, లిక్కర్, శాండ్, ల్యాండ్ మాఫియాలకు అడ్డాగా మార్చాడు రాచమల్లు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి జె-ట్యాక్స్ పేరుతో జనాన్ని పీల్చి పిప్పిచేస్తుంటే ప్రొద్దుటూరులో ఆర్ బికె ట్యాక్స్ వసూలుచేస్తూ నియోజకవర్గ ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఎమ్మెల్యే రాచమల్లు నేతృత్వంలో నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలను మూడు భాగాలుగా విభజించి అడ్డంగా దోచేస్తున్నారు. కడప జిల్లాలో సాహిత్య,సాంస్కృతిక ఆధ్యాత్మిక,వ్యాపార, వాణిజ్య చరిత్ర కలిగిన ప్రొద్దుటూరును మాఫియా కేంద్రంగా మార్చిన ఘనత ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికే దక్కుతుంది. ప్రొద్దుటూరులో నిత్యం ఎక్కడో ఒకచోట అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంటూనే ఉంది. నియోజకవర్గంలో సామాన్య ప్రజలతో సహా ఏ వర్గానికి కంటి మీద కునుకులేకుండా చేస్తున్న ఆర్‌బికెల్లో ఆర్ అంటే రాచమల్లు, బి అంటే బంగారు మునిరెడ్డి(ఎమ్మెల్యే బావమరిది), కె అంటే కిరణ్‌కుమార్‌రెడ్డి(ఎమ్మెల్యే అన్న). బంగారం వ్యాపారానికి పెట్టిందిపేరైనా ప్రొద్దుటూరును మాఫియా సామ్రాజ్యంగా మార్చిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అవినీతి, నేరచరిత్రను మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

## గుట్కా - మట్కా మాఫియాకు అడ్డా!

ఎమ్మెల్యే రాచమల్లు నేతృత్వంలో గ్యాంబ్లింగ్, మట్కా, గుట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రొద్దుటూరు కేంద్రంగా మారింది.



ఈ 3 వ్యాపారాల ద్వారా నెలకు రూ.50 కోట్లు చేతులు మారుతుంటాయి. ఎమ్మెల్యే బామ్మర్ది మునిరెడ్డి వద్ద నుంచి గుట్కా కొనుగోలు చేస్తే జిల్లాలో ఎక్కడా ఎటువంటి కేసులు ఉండవు. అతని వద్ద కాకుండా మరెవరి వద్ద అయినా కొనుగోలు చేస్తే కేసులతో వేధిస్తారు. ప్రొద్దు టూరు నుంచి అన్ని ప్రాంతాలకు గుట్కా సరఫరా చేస్తున్నారు. ప్రొద్దుటూరులో తమ అనుయాయులతో వీధికో మట్కా కేంద్రాన్ని నిర్వహిస్తూ యువతను పెడదార్లపట్టేలా చేస్తున్నాడు.

ఈ వ్యసనానికి బాని సలైన యువత ఎటువంటి అఘాయిత్యాలకైనా తెగబడుతూ చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంత జరిగినా ఎమ్మెల్యేకి కావాల్సిన పాపపు సంపా దన భారీగా వస్తుండటంతో ఈ చట్టవిరుద్ధమైన గేమ్ ను పోలీసు సహకారంతో రాచమల్లు యథేచ్ఛగా తమ అనుయాయులతో నిర్వహిస్తున్నారు. కొన్నిసార్లు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి నేరుగానే బెదిరింపులు, వేధింపులు, దాడులు, భూవివాదాల్లో తలదూరు స్తున్నారు. గల్లీలోని చిల్లర కొట్టు యజమాని నుంచి భూవివాదంలో ఉండే రియల్ ఎస్టేట్ వ్యాపారుల వరకు ఆర్ బికెలకు ట్యాక్స్ కట్టకుండా తప్పించుకునే అవకాశమేలేదు.

## రాచమల్లు నేతృత్వంలోనే కబ్జాల పర్వం

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిపై లెక్కలేనన్ని భూకబ్జా ఆరోపణలున్నాయి. అవినీతి ఆకలి తీరక ఏకంగా చెరువునే మింగేయబోగా జనం ఎమ్మెల్యేపై తిరగబడ్డారంటే ఎంతటి ఘనుడో అర్థం చేసుకోవచ్చు.

1. ప్రొద్దుటూరు మండలం చౌటుపల్లి గ్రామంలో దశాబ్దాల కాలం నుంచి ఉన్న క్రిష్టియన్ చర్చికి చెందిన రూ.50 కోట్లు విలువ చేసే 7 ఎకరాల భూమిని ఎమ్మెల్యే కబ్జా చేశారు. అన్యాయాన్ని బెదిరించిన క్రైస్తవ సంఘాలపై కేసులు పెడతానని బెదిరింపులకు దిగారు. ఈస్థలాన్ని ప్లాట్లు చేసి ఎమ్మెల్యే బామ్మర్ది మునిరెడ్డి అమ్మకానికి పెట్టాడు.
2. ప్రొద్దుటూరు పట్టణంలో పేదవిద్యార్థులకు విద్యనందించే దేవరశెట్టి ఆదిలక్ష్మమ్మ ఉమెన్స్ కాలేజ్ (డీఏడబ్ల్యు) చెందిన 11 ఎకరాల భూమిని కబ్జా చేసి రూ.3 కోట్ల నగదు, సగానికి పైగా భూమి వాటా కొట్టేశారు. ఈ ఒక్క డీల్‌లో ఎమ్మెల్యే రూ.80 కోట్లు వెనకేసుకున్నాడు.
3. దొరసానిపల్లిలో దేవాలయాల భూములను కూడా వదిలిపెట్టకుండా మింగేశారు. 12ఎకరాల దేవాలయ భూములను ఆక్రమించి అడ్డొచ్చిన వారిపై దాడులకు తెగబడ్డారు.
4. కొత్తపల్లి కాలనీలో జగనన్న కాలనీ వస్తుందని ముందేఆలోచించి రైతులనుంచి తక్కువరేటుకు 60ఎకరాలు కొనుగోలు చేసి తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి రూ.100 కోట్లు సంపాదించారు.
5. ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి అప్పగించిన భూమి మొత్తాన్ని ఎమ్మెల్యే సోదరుడు కిరణ్ కుమార్‌రెడ్డి బినామీల నుంచి అందించిందే. రైతుల నుంచి లక్ష నుంచి 2లక్షలకు కొనుగోలు చేసిన భూమిని ప్రభుత్వానికి రూ.15 నుంచి రూ.20 లక్షలకు అమ్మి రూ.192 కోట్లు సంపాదించారు.
6. ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డులో ఔటర్ రింగ్‌రోడ్డు వద్ద 14 ఎకరాల పోరంబోకును కబ్జా చేసి ఎమ్మార్వోను బెదిరించి మరీ దొంగ పత్రాలు సృష్టించారు. ఈ భూమి విలువ రూ.170 కోట్లు ఉంటుంది.
7. భారతి థియేటర్‌కుచెందిన ఎకరాభూమిని ఎమ్మెల్యే బామ్మర్ది బంగారు మునిరెడ్డి ఆధ్వర్యంలో మింగేశారు. ఈ భూమి విలువ రూ.30 కోట్లు.
8. దొరసానిపల్లె సర్వే నెం.347/1,390, 349/1లో 12ఎకరాల భూమిని కొనుగోలుచేసి పక్క రైతులను బెదిరించి 20ఎకరాలు ఆక్రమించారు.
9. రాజుపాలెం మండలంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న గోడౌన్ యజమాని కుటుంబ సభ్యులకు కూడా తెలియకుండా గోడౌన్‌తో పాటు రూ.30 కోట్ల విలువచేసే 13 ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేశారు. గోడౌన్ యజమాని రైతులకు చెల్లించాల్సిన డబ్బులను నేను చెల్లిస్తానని అవినీతి రాచమల్లు ప్రగల్భాలు పలికి రైతులను నిండా ముంచారు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# మాఫియా సామ్రాజ్యాధినేత రాచమల్లు!

## కౌన్సిలర్లే బెట్టింగ్ బ్రోకర్లు

కడప జిల్లా మొత్తానికి క్రికెట్ మాఫియా ప్రొద్దుటూరు అడ్డాగా నడుస్తోంది. ప్రొద్దుటూరు పట్టణంలో ఎమ్మెల్యే సొంత భవనాల్లోనే ఈ మాఫియా కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది. పోలీసులు ఈ మాఫియా వైపు కన్నెత్తి కూడా చూడరు. మాఫియా బారినపడి కుటుంబాలు రోడ్డున పడుతూ ఆత్మ హత్యలకు పాల్పడుతున్నా ఒక్క కేసు కూడా నమోదు చేయరు. ప్రతి క్రికెట్ మ్యాచ్‌కి రూ.10 నుంచి రూ.50 కోట్ల వరకు చేతులు మారతాయి. ఈ మాఫియా నుంచి డబ్బులు వసూలు చేసే బాధ్యత ఎమ్మెల్యే సొంత బామ్మర్ది బంగారు మునిరెడ్డి చూస్తుంటాడు. ఈ చట్టవిరుద్ధమైన బెట్టింగ్‌లో వైసీపీ కౌన్సిలర్లే క్రికెట్ బుకీల అవతారమెత్తడం విశేషం. కౌన్సిలర్లు ఆయిల్ మిల్ ఖాజా, నూరి, కంకర గౌస్, రఫీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి (ఎమ్మెల్యే బామ్మర్ది) ప్రత్యక్ష పర్యవేక్షణలో బెట్టింగ్ యథేచ్ఛగా సాగుతోంది. ఈ 5 గురిని అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యే క్రికెట్ జరిగే సమయాల్లో కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. ఈ మాఫియా మొత్తానికి బంగారు మునిరెడ్డి సారథ్యం వహిస్తున్నారు.

## అక్రమాలకు అడ్డగా మున్సిపాలిటీ

ఎమ్మెల్యే రాచమల్లు పుణ్యమా అని ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అవినీతికూపంగా మారిపోయింది. ఏ ఫైల్ కదలాలన్నా ఎమ్మెల్యే ఇంటికి ట్యాక్స్ పంపాల్సిందే. శానిటైజేషన్, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనర్ ఒక దశలో ఆత్మహత్య చేసుకోవడానికి కూడా ప్రయత్నించారనే వార్తలు వెలువడ్డాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా తయారైందో అర్థం చేసుకోవచ్చు. ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబ సభ్యుల ఆగడాలు భరించలేక ఎంతోమంది అధికారులు ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. మున్సిపల్ పరిధిలో చిన్న వ్యాపారస్తులను, కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బు వసూలుచేసే బాధ్యతను ఎమ్మెల్యే రాచమల్లు బావమరిది ప్రధానఅనుచరుడు సుదర్శన్‌రెడ్డికి అప్పగించారు. కొత్తగా భవనాలు నిర్మించుకునే మధ్య తరగతి కుటుంబీకులకూ ఈ తిప్పలు తప్పడం లేదు. స్థానిక వైసిపి నేతలైనా తృణమో, ఫణమో సమర్పించుకోవాల్సిందే. లేదంటే టౌన్‌ప్లానింగ్ అధికారులతో దాడులు చేయిస్తామనో, భవనాలను కూల్చివేయిస్తామనో బెదిరిస్తున్నారు. ఇలా ఒకటేమిటి... స్థానికంగా ఉండే షాపులు, వైన్‌షాపులు, పరిశ్రమలు, రియల్‌ఎస్టేట్ వెంచర్ల నుంచి యథేచ్ఛగా దందాలు కొనసాగిస్తున్నారు.

## పోలీసుల నుంచి కూడా ఆర్-ట్యాక్స్

సాధారణ ప్రజలనుంచే గాకుండా పోలీసుల నుంచి ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్న ఆదర్శనేత ఎమ్మెల్యే రాచమల్లు. నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్లు ఏ పోస్టింగ్ కావాలన్నా ఎమ్మెల్యే ఇంటికి ప్రత్యేక స్వీట్ బాక్స్ కోడ్ తో నోట్లకట్టలు పంపాల్సిందే. ఇటీవల ఎమ్మెల్యే సారథ్యంలో వేసిన పోస్టింగుల్లో భారీఎత్తున చేతులు మారాయని నియోజకవర్గం మొత్తం కోడై



కూస్తోంది. దీంతోపాటు ప్రతినెలా డీయస్పీ కార్యాలయం నుంచి రూ.30 లక్షలు, సీఐలనుంచి 15 నుంచి రూ.20 లక్షలు, ఒక్కో ఎస్ఐ నుంచి రూ.5 నుంచి రూ.10 లక్షలు వసూలు చేస్తున్నారు. భార్యాభర్తల పంచాయతీ వచ్చినా కానీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు వాలిపోయి ట్యాక్స్ వసూలు చేస్తుండటంతో పోలీసు అధికారులు తలపట్టుకుంటున్నారు. ఎమ్మెల్యే వత్తిడితో ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడేవారిని కేసుల్లో ఇరికించి వేధించడమే పోలీసుల విధిగా మారిపోయింది. పోలీసులు తమకు సహకరించకపోతే.. బదిలీ చేయిస్తున్నారు.

## అక్రమాల అనకొండ రాచమల్లు

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇతను సంపాదించిన అక్రమ సంపాదనతో ప్రజలందరికీ ఉచితంగా సంవత్సరంపాటు రేషన్, నిత్యావసరాలు సరఫరా చేయవచ్చు. మాఫియా కార్యకలాపాల ద్వారా సంపాదించిన మొత్తంతో బెంగుళూరులో రూ.140 కోట్లతో రెండు భారీ కాంప్లెక్స్‌లు కొనుగోలు చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, నల్లగండ్లలో మొత్తం 32 ఎకరాలు ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరుమీదే ఉన్నాయి. దీని విలువ రూ.200 కోట్ల వరకు ఉంటుంది.

ప్రొద్దుటూరులో మున్సిపల్ కార్మికుల నుంచి రిజిస్ట్రార్ వరకు, వాలంటీర్ నుంచి డీయస్పీ వరకు ప్రతి ఉద్యోగానికి ఒక రేటు ఉంటుంది. పశువుల ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగానికి 8 మంది నుంచి రూ.80 లక్షలు, పవర్ సబ్‌స్టేషన్స్‌లో ఆపరేటర్స్ ఉద్యోగాలకు 20మంది నుంచి రూ.1 కోటి, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నుంచి రూ.5 కోట్లు వసూలు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు కనుక ఈ అవినీతి తిమింగలం ఆటకట్టించడం ప్రజలచేతుల్లోనే ఉంది.

## నరరూప రాక్షసుడు రాచమల్లు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అవినీతి, అసాంఘిక కార్యకలాపాలను ప్రశ్నించడమంటే చావుకు ఎదురెళ్లినట్లేనంటూ నియోజకవర్గ ప్రజలువణికి పోతుంటారు. ఇందుకు ఉదాహరణ టిడిపి బిసినేత నందం సుబ్బయ్య హత్య. ఇళ్ల పట్టాల కుంభకోణంతోపాటు ఎమ్మెల్యే అవినీతిని ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతో నందం వెంకట సుబ్బయ్యను అత్యంత కిరాతకంగా హతమార్చారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్‌గా పనిచేసిన నీరవ్ మూర్తిపై పట్టపగలు దాడికి పాల్పడ్డారు. ఈ రెండు వ్యవహారాల్లోనూ ఎమ్మెల్యే సొంత బామ్మర్ది పాత్రధారి. అధికారాన్ని అడ్డుపెట్టుకొని చట్టాన్ని చుట్టంగా మార్చుకున్న ఎమ్మెల్యే రాచమల్లు అరాచకాలకు ప్రజాచైతన్యంతో మాత్రమే అడ్డుకట్ట పడే అవకాశముంది.



# టీడీపీ బీసీ నేత దారుణ హత్య

ఇళ్ల పట్టాల పంపిణీలో అవినీతిపై కమిషనర్‌కు ఫిర్యాదు.. కాసేపటికే కళ్లలో కారం చల్లి.. రాడ్లతో కొట్టి చంపిన వైసీపీ ప్రత్యర్థులు

### అవినీతి బయటపెడితే చంపేస్తారా!

ఆంధ్రజ్యోతి Wed, 30 December 2020 https://epaper.andhrajyothy.com/c/57369284

## మా పెద్దాయనకు బైబై చెప్పడం..

# బాబాయ్‌కి బైబై చెప్పినంత ఈజీకాదు జగన్‌రెడ్డీ!

- రాష్ట్రం అధోగతిపాలైందని ఆర్బీఐ నివేదికతో తేటతెల్లం
- నర్సాపురంలో జగన్‌రెడ్డి అసహనానికి కారణం ఇదేనా?
- జగన్ సభ అంటే వెనక్కు పరుగులు తీస్తున్న జనం
- ప్రజల్లో ఆదరణే ఉంటే బారికేడ్లు, వేలాది పోలీసుల బందోబస్తు ఎందుకు?
- జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్‌కి ఏం ఖర్మ అంటున్న ఆర్బీఐ
- అన్ని రంగాల్లో వృద్ధి రేటు పడిపోవడం మన రాష్ట్రం ఖర్మ కాక ఇంకేటి?
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

అమరావతి, నవంబరు 21 (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రిలోని అసహనం, కోపం, ఈర్ష్యాద్వేషాలు పతాకస్థాయికి చేరాయని, చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ఏమారుమూల ప్రాంతానికి వెళ్లినా అక్కడ కనిపిస్తున్న జనసునామీలే అందుకు కారణమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... చరిత్రలో ఎన్నడూ చూడనంతజనం కర్నూలులో చంద్రబాబు నాయుడి పర్యటనకు వచ్చారు. సైకో ముఖ్యమంత్రి బాదుడు తట్టుకోలేకనే ప్రజలంతా 'ఏం ఖర్మ-ఈ రాష్ట్రానికి' అంటూ మనోవేదనతో ఉన్నారు. గతంలో చంద్రబాబునాయుడి సుపరిపాలన గుర్తుచేసుకొని తిరిగి ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచిరోజులు వస్తాయన్న ప్రగాఢ విశ్వాసంతో ఘన నీరాజనాలు పలుకుతున్నారని అర్థమవుతోంది. నేడు నరసాపురంలో జరిగిన ముఖ్యమంత్రి సభకు ప్రజల్ని ఇళ్ల నుంచి బలవంతంగా లాక్కొచ్చి, బస్సుల్లో కుక్కి తరలించినా వారు మధ్యలోనే బారికేడ్లు దూకి మరీ పారిపోయారు. ముఖ్యమంత్రి, వైసీపీనేతలు చెప్పే అబద్ధాలు వినలేక జనం పరుగులు పెడుతుంటే, పోలీసులు వారిని అడ్డుకోవడాని కి ప్రయత్నించారు.

### అక్కసంతా వెళ్లగక్కిన జగన్‌రెడ్డి

తెలుగుదేశం పార్టీ చేపట్టబోతున్న 'ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమంపై జగన్ రెడ్డి తన అక్కసంతా వెళ్లగక్కాడు. ఏ వర్గం వారిని పలకరించినా అందరినోటా ఒకటే మాట 'ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి'. చంద్ర బాబుకి బైబై చెప్పడానికి జనం సిద్ధంగాలేరు జగన్ రెడ్డీ!



బాబాయ్ కి బైబై చెప్పినంత తేలిక కాదు.. మా పెద్దాయనకి బైబై చెప్పడం అంటే. జగన్ రెడ్డీ! నిన్ను భూస్థాపితం చేసేవరకు చంద్రబాబు నాయుడు విశ్రమించరని గుర్తుపెట్టుకో. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉన్న వ్యక్తి, నిజాయితీ, నిబద్ధతలకు నిలువుటద్దం చంద్రబాబుని తెలుసుకో. 98 శాతం హామీలు నెరవేరిస్తే, ప్రజలంతా నీ పక్కనుంటే నరసాపురం పట్టణంలోని ప్రతి సందులో బారికేడ్లు ఎందుకు పెట్టారో చెప్పు జగన్ రెడ్డీ? బారికేడ్లపై ఉన్నమోజు చూసే ప్రజలంతా జగన్ రెడ్డిని ముద్దుగా బారికేడ్ రెడ్డి అని పిలుస్తున్నారు. ఏ రాష్ట్రంలో అయినా, ముఖ్య మంత్రి పర్యటనల్లో దుకాణాలు మూయిస్తున్నారా? బంద్ పాటిస్తున్నారా? కళాశాలలు, పాఠశాలలు, దుకాణాలు మూయించి అప్రకటితకర్ఫ్యూ అమలుచేస్తూ, యుద్ధవాతావరణం సృష్టిస్తున్నారా? ప్రజల్లోకి రావడానికి ముఖ్యమంత్రికి ఎందుకంత భయం? రాష్ట్రాన్ని అరాచకప్రదేశ్‌గా మార్చారు కాబట్టే భయప డుతున్నారు. జగన్‌రెడ్డి అరాచకం, జేట్యాక్స్ దందా భరించలేకనే, చంద్ర బాబు రాయలసీమకు తీసుకొచ్చిన జాకీ పరిశ్రమ రాష్ట్రం వదిలిపారిపోయింది. ఇదేనా జగన్ రెడ్డీ! తమరి అద్భుతమైన పరిపాలన? ఆంధ్రప్రదేశ్ అరాచకప్రదేశ్‌గా మారడం, పరిశ్రమలు రాష్ట్రం విడిచిపోవడం ఖర్మ కాక ఏంటి జగన్ రెడ్డి?

### సన్ సెట్ స్టేట్‌గా మారిన సన్ రైజ్ స్టేట్

చంద్రబాబు నాయుడి హయాంలో ఏపీ సన్ రైజ్ స్టేట్ గా ఉంటే, ఇప్పుడు సన్ సెట్ స్టేట్‌గా మారింది. రాష్ట్రంలో రౌడీరాజ్యం నడుస్తోంది. ఇవన్నీ జగన్ రెడ్డికి తెలిసే, ప్రజలను నేరుగా ఎదుర్కోలేక 'బారికేడ్ల రెడ్డి'గా మారిపోయాడు. పోలీసులు, బారికేడ్ల మధ్య దొంగలాగా దాక్కొని దాక్కొని తిరుగుతున్నాడు. ఎందుకయ్యా జగన్ రెడ్డీ! నీకు అంత ఖర్మ? వేలాదిపోలీసులు లేకుండా జనంలోకి వెళ్లలేని ఖర్మ ఈ దేశంలో నీకు మాత్రమే పట్టింది జగన్ రెడ్డీ!.

### ఆర్బీఐ తాజా నివేదిక సంగతేంటి జగన్‌రెడ్డి?

దేశంలోని అన్నిరాష్ట్రాలు అనేక రంగాల్లో సాధించిన వృద్ధిరేటు వివరాలు తెలియచేస్తూ ఆర్బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) తాజాగా నివేదిక విడుదల చేసింది. ఏఏ రాష్ట్రాలు ఎంత ప్రగతిసాధిస్తున్నాయో గణాంకాలతో సహా వివరించింది. ఆ నివేదిక చూస్తే ఈ సైకో ముఖ్యమంత్రి పరిపాలన ఎలా ఉందో ప్రజలకు అర్థమవుతుంది. 2013-14లో రూ.4 లక్షల 7 వేల 114 కోట్లుగా ఉన్న జీఎస్డీపీ(గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రోడక్ట్) 2018-19కి రూ.6లక్షల 26వేల614 కోట్లకు పెరిగింది. 5ఏళ్లలో రూ.2లక్షల 19వేల500 కోట్లు అంటే, 53.92శాతం పెరిగింది. ప్రతి సంవత్సరం 10.78శాతం జీఎస్డీపీ గ్రోత్‌రేట్‌తో ఏపీ డబుల్ డిజిట్ అభివృద్ధి సాధించింది. ఈపనికిమాలిన ముఖ్యమంత్రి హయాంలో, గత మూడేళ్ల కాలంలో కేవలం 6.4 శాతం గ్రోత్ రేట్‌కే రాష్ట్రం పరిమితమైం ది. 2018-19 సంవత్సరానికి 10.78శాతం గ్రోత్ రేట్ సాధించిన రాష్ట్రం,2021-22నాటికి 6.4శాతానికి పడిపోవడం ఖర్మ కాక మరేమిటి జగన్‌రెడ్డీ? డబుల్ డిజిట్ గ్రోత్‌రేట్ సగానికి ఎందుకు పడిపోయిందో సమాధానం చెప్పు జగన్‌రెడ్డీ!.

2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో సాధించిన గ్రోత్ రేట్ దేశంలో మరే పెద్ద రాష్ట్రం సాధించలేదు. కర్ణాటక 10.4శాతం గ్రోత్ రేట్ సాధిస్తే, తమిళనాడు 8.28 శాతం, రాజస్థాన్ 7.94శాతం, ఉత్తరప్రదేశ్ 7.36 శాతం, మహారాష్ట్ర 7.18శాతం, పంజాబ్ 6.5 శాతం సాధిస్తే, చంద్రబాబు సారథ్యంలోని ఏపీ 10.78 శాతం గ్రోత్‌రేట్‌తో అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయం మేం చెప్పడం లేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక చెబుతోంది. 10.78 శాతం గ్రోత్ రేట్ 6.4 శాతానికి పడిపోవడం ఖర్మ కాక ఏమిటి జగన్‌రెడ్డి? మొత్తంగా రాష్ట్ర జీఎస్డీపీనే కాకుండా వివిధరంగాల అభివృద్ధిలో రాష్ట్రం అధ్వాన్నస్థితిని కూడా ఆర్బీఐ బయట పెట్టింది.

### అన్ని రంగాల్లో వృద్ధి రేటు పడిపోవడం మన రాష్ట్రం ఖర్మ కాక ఇంకేటి?

**తయారీ రంగం:** 2013-14లో తయారీ రంగం రూ.38,574 కోట్ల విలువగల ఉత్పత్తి సాధిస్తే, 2018-19నాటికి అది రూ.71,514 కోట్లకి చేరింది. ఐదేళ్లలోరూ.32,940 కోట్లు పెరిగింది. ఆ విధంగా 2014-19 మధ్యన టీడీపీ ప్రభుత్వంలో తయారీ రంగం 17శాతం అద్భుతమైన గ్రోత్ రేట్ సాధించగా, చేతగాని వైసీపీ పాలనలో 2019-22 మధ్య దారుణంగా 3.6 శాతానికి పడిపోయింది. ఎక్కడ 17 శాతం, ఎక్కడ 3.6 శాతం జగన్‌రెడ్డీ ఇది రాష్ట్రానికి ఖర్మ కాక ఏమిటీ?

**నిర్మాణ రంగం:** 2014-19 మధ్య నిర్మాణ రంగం సగటున ఏడాదికి 4.7 శాతం గ్రోత్ రేట్ సాధిస్తే, 2021-22 నాటికి అది 1.9 శాతానికి పడిపోయింది. బాబు సారథ్యంలో నిర్మాణ రంగం క్లిష్టపరిస్థితులను సైతం తట్టుకొని 4.7 శాతం వృద్ధి చెందగా, నేడు జేట్యాక్స్ సీఎం పాలనలో 1.9 శాతానికి దిగజారింది.

(మిగతా వివరాలు 7వ పేజీలో)

# శ్మశాలనూ వదలని వైసిపి పిశాచాలు!

- జాకీ పరిశ్రమ వెళ్లిపోవడంపై ఆవేదన
- ప్రజారోగ్యాన్ని పాడెక్కించిన జగన్ రెడ్డి
- అందుకే ఆయన పేరు రివర్స్ రెడ్డి
- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ వరుస ట్వీట్లు
- టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆగ్రహం

**అమరావతి(చైతన్యరథం), నవంబర్ 21:** రాష్ట్రంలో తాజాగా నెలకొన్న పరిస్థితులు, అవాంఛనీయ ఘటనలపై టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంపై మండిపడ్డారు. పత్రికల్లో వచ్చిన వివిధ ఘటనలపై చంద్రబాబు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ ట్వీట్ చేశారు. ప్రకాశం జిల్లాలో శ్మశాన స్థలంపై వైసిపి పిశాచాలు పడ్డాయంటూ విరుచుకుపడ్డారు. వైసిపి స్థానిక నేతలు సమాధులను తవ్వేసి స్మశానాన్ని కబ్జా చేస్తే...అధికారులంతా ఏం చేస్తున్నారు? వ్యవస్థలు సమాధి అయిన చోట వచ్చే ఫలితాలు ఇలాగే ఉంటాయి. కనీసం ఉన్నతాధికారులు అయినా ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కబ్జాదారులపై చర్యలు చేపట్టాల్సిందని అన్నారు.

## పాలకుడు రాక్షసుడైతే...!

పాలకులు రాక్షసులైతే ఫలితాలు ఎలా ఉంటాయో మన రాష్ట్రమే ఉదాహరణ అంటూ రాష్ట్రాడు నుంచి జాకీ పరిశ్రమ తరలిపోయిన అంశంపై టిడిపి అధినేత మరో ట్వీట్ చేశారు. రాయలసీమలో నాడు మేము తెచ్చిన పరిశ్రమలు నేడు ఎందుకు వెళ్లిపోయాయి? పెట్టుబడులను తరిమేసింది ఎవరు? సీమ ద్రోహులు పరిశ్రమలు తెచ్చిన మేమా...లేక కాసులకు కక్కుర్తి పడి కంపెనీలను వెళ్లగొట్టిన మీరా? అంటూ చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.

## ఇదే కదా రివర్స్ పాలన అంటే!



పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలో సిఎం పర్యటన సందర్భంగా చెట్లు నరికివేత చర్యలను చంద్రబాబు తీవ్రంగా తప్పుపట్టారు. సాధారణంగా ప్రజా ప్రతినిధులు తమ పర్యటనల్లో మొక్కలు నాటడం ఇన్నాళ్లూ చూశాం. కానీ సీఎం వస్తున్నారని భారీవృక్షాలను...అది కూడా ఏ మాత్రం అడ్డుగాలేని చెట్లను నరికి వేయడం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నాం. మొక్కలు నాటడం నేర్పాల్సిన పాలకులు... చెట్లు నరికెయ్యమని సందేశం పంపుతున్నారా? ఇదే కదా రివర్స్ పాలన అంటే. నువ్వు జగన్ రెడ్డి కాదు...రివర్స్‌రెడ్డి. ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ నిప్పులు చెరిగారు.

## ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని పాడెక్కించేశారు!

ఏపీలో ప్రజారోగ్యాన్నిఈ ప్రభుత్వం పాడెక్కించిందని చంద్రబాబునాయుడు తీవ్రంగా దుయ్యబట్టారు. నిన్న తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో చేర్చుకోకపోవడంతో నడిరోడ్డుపై మహిళ ప్రసవించింది.నేడు కుప్పంలో కవలలకు జన్మనిచ్చిన బాలింతకు చికిత్స అందించకుండా ఆసుపత్రుల వెంట తిప్పిచివరకు తల్లితో పాటు ఒక శిశువు ప్రాణం కూడా తీశారు. కుప్పంలో సైతం ఆస్పత్రుల వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే ఈ దారుణానికి కారణం. కుప్పాన్ని పులివెందులలా చూసుకోవడం అంటే ఇదేనా అంటూ సిఎం జగన్‌కు చురకలు వేశారు.

## మంత్రులకే నమ్మకం లేదు... ప్రజలకెలా భరోసా కల్పిస్తారా?

**తిరుపతి, కుప్పం ఘటనలపై లోకేష్ ఆవేదన**

**అమరావతి (చైతన్యరథం), నవంబర్ 21:** జగన్ రెడ్డి ప్రచారమేమో దేవుడెరుగు గానీ వాస్తవంలో ప్రజల పాలిట యముడిగా దాపురించాడని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. ఆపదలో వచ్చినవారిని సూదీ దూదిలేని ఆస్పత్రులు వెక్కిరిస్తున్నాయి. నిన్న తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో చేర్చుకోకపోవడంతో నడిరోడ్డుపై మహిళ ప్రసవించింది. నేడు కుప్పంలో బాలింత, కవలలో ఒకరు వైద్యం అందక చనిపోయారు. సాక్షి పత్రిక ఫస్ట్ పేజీలో కోటి రూపాయల ప్రకటనలో కనిపించిన ప్రజారోగ్య దేవుడు యాడా కనిపించదేం? ఫ్యామిలీ ఫిజిషియన్ అంటూ మెజీషియన్ మాయలు చేసే బదులు.. ఆస్పత్రిలో వైద్యులుండేలా.. వారు వైద్యం అందించేందుకు మందులు, పరికరాలు ముందు ఇవ్వండి. ప్రజారోగ్య దేవుడినని పబ్లిసిటీ చేసుకుంటున్న ముఖ్యమంత్రిని ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలే నమ్మడంలేదు. ఇక ప్రజల ప్రాణాలకు భరోసా ఎలా ఇస్తారని లోకేష్ ప్రశ్నించారు.

## బాబాయ్‌కి బైబై చెప్పినంత ఈజీకాదు జగన్‌రెడ్డీ!

# మా పెద్దాయనకు బైబై చెప్పడం

**పరిశ్రమల రంగం :** 2013-14లో పరిశ్రమల రంగం రూ.99,344 కోట్ల విలువగల ఉత్పత్తిసాధిస్తే, అది2018-19నాటికి రూ.1,52,003 కోట్లకు చేరింది. 5 ఏళ్లలో రూ.52,659 కోట్ల ఉత్పత్తి విలువ (53 శాతం) హయాంలో పెరిగింది. టీడీపీ ప్రభుత్వంలో 10.6 శాతం గ్రోత్ రేట్ సాధించిన రాష్ట్రం, జగన్ పాలనలో 5.86 శాతానికి పడిపోయింది. ఇది ఖర్మ కాక మరేమిటి జగన్‌రెడ్డి? జాకీలాంటి పెద్దపరిశ్రమలే పారిపోతుంటే గ్రోత్ రేట్ ఎక్కడి నుంచి వస్తుంది?

**సేవారంగం:** 2013-14లో సేవారంగంలోరూ.1, 67,887కోట్లఉత్పత్తి విలువసాధించిన రాష్ట్రం, 2018-19 నాటికి రూ.2,36,254 కోట్లకు చేరింది. 5 ఏళ్లలో సేవారంగంలో 68,367కోట్ల ఉత్పత్తి విలువ(40.7శాతం) పెరిగింది. ఆ రకంగా చంద్రబాబుపాలనలో సేవారంగంలో 8.14శాతం వృద్ధిరేటు సాధించిన రాష్ట్రం, జగన్‌రెడ్డి హయాంలో 6.9శాతానికి కృశించుకుపోయింది.

**వ్యవసాయరంగం:** వ్యవసాయ రంగంలో బియ్యం దిగుబడులు 2013-14లో 63లక్షల 69 వేల టన్నులుంటే, 2018-19 సమయానికి 82 లక్షల 34 వేల టన్నులకు పెరిగింది. 5 ఏళ్లలో 12 లక్షల 65 వేల టన్నుల బియ్యం దిగుబడులు పెరిగాయి. చంద్రబాబు హయాంలో బియ్యం దిగుబడులు 18.15శాతం వృద్ధి చెందగా, 020-21 నాటికి జగన్‌పాలనలో బియ్యం దిగుబడులు 78,82,900 టన్నులకు పడిపోయి, దారుణాతి దారుణంగా వృద్ధిరేటు (-)4.27 నెగెటివ్ గ్రోత్‌రేట్‌తో తిరోగమనంలో నిలిచింది. వ్యవసాయ రంగం ఇంతలా దిగజారిపోవడం రాష్ట్రానికి, రైతాంగానికి ఖర్మకాక మరేమిటి జగన్ రెడ్డి?

**ఆక్వారంగం:** ఆక్వా రంగానికి నేడు తానేదో ఒరగబెట్టినట్లు నర్సాపురంలో కబుర్లు చెప్పిన జగన్‌రెడ్డి, 2014-19మధ్య చంద్రబాబు నేతృత్వంలో రికార్డు స్థాయిలో రాష్ట్రంలో చేపల ఉత్పత్తి 101.6శాతం పెరిగిందన్న నిజాన్ని గ్రహించాలి. 2014-15లో చేపల దిగుబడి కేవలం 19.79లక్షల టన్నులు ఉంటే, 2018-19కి 39లక్షల 91వేల టన్నులకు పెరిగి, ఐదేళ్లలో 20.1 లక్షల టన్నుల వృద్ధి సాధించింది. 2014-15కి 2018-19కి మధ్యన 101శాతం చేపల దిగుబడి పెరిగింది. ఈ లెక్కలే చెబుతున్నాయి జగన్ రెడ్డీ ఆక్వా రంగానికి ఎవరు ఎలాంటి మేలు చేశారో. ఆక్వా రంగానికి దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత మేలు చేసింది చంద్రబాబు ఒక్కరే.

**పాడి పరిశ్రమ:** అమూల్ సంస్థతో అద్భుతాలు సృష్టిస్తానని, పాడి పరిశ్రమ రూపురేఖలు సమూలంగా మార్చేస్తానని జగన్‌రెడ్డి ప్రగల్భాలు పలికాడు. 2014-15లో రాష్ట్రంలో పాల దిగుబడి 96 లక్షల 56 వేల టన్నులుంటే, 2018-19కి కోటి 50 లక్షల 44 వేల టన్నులకు పెరిగింది. దాదాపుగా చంద్రబాబు ఐదేళ్ల పాలనలో పాల దిగుబడి 53 లక్షల 88 వేల టన్నులు పెరిగింది.

జగన్‌రెడ్డి దిక్కుమాలిన ప్రభుత్వంలో 2020-21 వచ్చేసరికి కోటి 47లక్షల 14వేల టన్నులకు పడిపోయింది. అంటే 3లక్షల 30వేల టన్నుల పాలదిగుబడి జగన్ హయాంలో తగ్గిపోయింది. పాడిరైతులకు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే రైతులుపాలు ఎలా పోస్తారు జగన్ రెడ్డీ? జగన్‌రెడ్డీ నువ్వు తీసుకొచ్చిన అమూల్ సంస్థ ఏం చేస్తోంది? ఆర్బీఐ తాజా నివేదికలో ఏ అంశాన్ని తీసుకున్నా, రాష్ట్రం పరిస్థితి జగన్‌రెడ్డి పాలనలో ఎంతదయనీయంగా ఉందో స్పష్టమవుతోంది.

ఆర్బీఐ నివేదిక కూడా జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి పట్టిన ఖర్మను అంకెలతో సహా వివరిస్తోంది. ఆర్బీఐ నివేదికలోని అంశాలను స్పష్టం చేశాం. జగన్ రెడ్డికి చేతనైతే నివేదిక చదివాక వాస్తవాలు మాట్లాడాలి. తప్పుడు రాతలు రాసే బురద పత్రిక, పకోడి పేపర్‌ను చేతిలో పట్టుకొని జగన్‌రెడ్డి అబద్ధాలు చెప్పినంతకాలం,తాము వాస్తవాలను ప్రజలకు వివరిస్తూనే ఉంటాం. నర్సాపురంలో జగన్‌రెడ్డిఎంత ఏడ్చినా, గగ్గోలుపెట్టి మొత్తుకున్నా, మాపై ఎంత విషకక్కినా ప్రజలెవరూ ఆయన్ని నమ్మే పరిస్థితిలో లేరు. జగన్‌రెడ్డి చెప్పే అబద్ధాలను నిజాలతో పటాపంచలు చేస్తూనే ఉంటాం అని పట్టాభిరామ్ హెచ్చరించారు.

# దాసరి వెంకటేశ్వర్లు మరణం వెనుక కుట్ర

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డీజీపీకి లేఖ



అమరావతి, నవంబరు 21(చైతన్యరథం): నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో గిరిజనుడైన అసిస్టెంట్ లైన్‌మేన్ దాసరి వెంకటేశ్వర్లు మరణం వెనుక కుట్రదాగి ఉందని తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. ఈమేరకు ఆయన సోమవారం జాతీయ ట్రైబల్ కమిషన్‌కు, డీజీపీకి లేఖ రాశారు.

ఎస్టీ ఎరుకల కులానికి చెందిన వెంకటేశ్వర్లు హైటెన్షన్ విద్యుత్‌లైన్ల మరమ్మతు చేస్తూ మరణించినట్లు తెలిపారు. షిఫ్ట్ ఆపరేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, పొంగూరు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డిలు వెంకటేశ్వర్లును హత్యచేసేందుకు నేర పూరిత కుట్ర పన్నినట్లు తెలుస్తోందని ఆలేఖలో పేర్కొన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి కార్యాలయంలో కుక్కమలాన్ని వెంకటేశ్వర్లును శుభ్రం చేయమని పట్టుబట్టినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర్లు నిరాకరించడంతో చంద్రశేఖర్‌రెడ్డి కులం పేరుతో దూషించడమే కాకుండా తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించి వెంకటేశ్వర్లును కొట్టినట్లు తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో వెంకటేశ్వర్లును అంత మొందించేందుకు గ్రామ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డితో కలిసి చంద్రశేఖర్‌రెడ్డి పథకంపన్నారని ఆరోపించారు. ఇందులో భాగంగా శ్రీనివాసులురెడ్డి వెంకటేశ్వర్లుకి అనేకసార్లు ఫోన్ చేసి హెచ్‌టీ లైన్ బాగుచేయాలని కోరినట్లు తెలిపారు. వెంకటేశ్వర్లు పలుమార్లు నిరాకరించినప్పటికీ లైన్ బాగుచేయాలని ఒత్తిడి చేశారన్నారు. చివరగా,విధిలేని పరిస్థితుల్లో పవర్ సప్లయ్ ఆఫ్ చేసి కరెంటు స్తంభం ఎక్కి రెండు జంపర్ లైన్లు బాగు చేశాడని వివరించారు. ఆ సమయంలో షిఫ్ట్ ఆపరేటర్ చంద్రశేఖర్‌రెడ్డి స్విచ్ ఆన్ చేయడంతో వెంకటేశ్వర్లు అక్కడి కక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దీంతో షిఫ్ట్ ఆపరేటర్ చంద్రశేఖర్‌రెడ్డి అక్కడి నుంచి పరారైట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నేతల ప్రభావంతో 304ఏ సెక్షన్ కింద నిర్లక్ష్యం కారణంగానే చనిపోయాడని పోలీసులు కేసు నమోదు చేశారు.

### ఆ కుటుంబానికి వెంకటేశ్వర్లే జీవనాధారం

ఆ కుటుంబానికి వెంకటేశ్వర్లే ఏకైక జీవనాధారమని తెలిపారు.వెంకటేశ్వర్లు భార్య, అతని తల్లిదండ్రులు తమ కుమారుడి హత్య విషయంలో న్యాయం చేయాలని కోరుతున్నారని పేర్కొన్నారు. చట్టంలోని తగు సెక్షన్ల కింద విచారణ జరిపి నిందితులను అరెస్టు చేసి వెంకటేశ్వర్లు కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

# వ్యాపారులను వేధిస్తున్న ప్రభుత్వం

- జగన్ పర్యటనల్లో దుకాణాలు ఎందుకు మూయిస్తున్నారు?
- జగన్ రెడ్డి కళకళ - వ్యాపారులు విలవిల
- కొణిజేటి రోశయ్య పేరుతో స్మృతివనం నిర్మించాలి
- ప్రభుత్వం నిర్మించలేకపోతే మేమేనిర్మిస్తాం
- టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండీ రాకేశ్

అమరావతి, నవంబరు 21(చైతన్యరథం): రాష్ట్రంలో వ్యాపార, వాణిజ్య వర్గాలపై జగన్‌రెడ్డి కక్షకట్టాడని టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్రఅధ్యక్షులు డూండీ రాకేశ్ మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... కరోనా సమయంలో కూడా వ్యాపారుల్ని వేధించి దేశంలో ఏ రాష్ట్రం వసూలు చేయని విధంగా జీఎస్టీ వసూళ్లకు పాల్పడ్డాడు. ఏపీలో పరిస్థితి జగన్‌రెడ్డి కళకళ – వ్యాపారులు విలవిల అన్నట్టుగా తయారైంది. రాష్ట్రంలో పరిస్థితి జగన్‌రెడ్డి కళకళ–వ్యాపారులు విలవిల అన్నట్లుగా తయారైంది. వ్యాపారుల నడ్డి విరగ్గొట్టేలా వైసీపీ ప్రభుత్వం వారిపై పన్నులమోత మోగిస్తోంది. కరోనావేళ దేశంలో సరా సరిన 27.2 శాతం జీఎస్టీ వసూళ్లు జరిగితే, ఏపీలో మాత్రం 28.9 శాతం వసూళ్లు జరిగాయి. ఇసుక, మద్యం, మాంసం ఆఖరికి క్యారీ బ్యాగులు కూడా జగన్‌రెడ్డే అమ్ముతున్నాడు. వ్యాపారులు పెట్టే బోర్డులపై కూడా జగన్ పన్నులేస్తున్నాడు. బట్టలపై(వస్త్రాలు) కేంద్రం జీఎస్టీ పెంచాలని భావిస్తే, దేశంలో తొలుత ఒప్పుకుంది జగన్‌రెడ్డే. బట్టలపై జీఎస్టీ పెంచడం వ్యాపారవర్గాలకు మంచిది కాదని తెలుపుతూ లోకేష్ కేంద్ర జీఎస్టీ మండలికి లేఖ రాశారు. పెట్రోల్,డీజిల్ ధరలు అన్నిరాష్ట్రాల్లో తక్కువగా ఉంటే, జగన్ ఒక్కడే ధరలు పెంచి వాహనదారులను దోపిడీ చేస్తున్నాడు. ట్రేడ్ అడ్వైజరీ కమిటీ బోర్డ్ మీటింగ్ పేరుతో విజయవాడలో మంత్రి బుగ్గన సమావేశం నిర్వహిస్తే,వ్యాపారులంతా మూకుమ్మడిగా ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోతే వ్యాపారులను వేధిస్తారా అని నిలదీయలేదా? ప్రభుత్వం వద్ద డబ్బులేకపోతే వ్యాపారుల్ని వేధించమని ఏ రాజ్యాంగం చెప్పింది జగన్ రెడ్డి? ఎంఆర్పీ కంటే ఎక్కువకు అమ్మితే ట్యాక్స్‌లు వేస్తారా? సరుకు రవాణా చేసే వాహనాలపై దారి పొడవునా పోలీసులకు డబ్బులు కట్టాలా? భారతి సిమెంట్ అమ్ముకోవడానికి ఇతర సిమెంట్ కంపెనీలను జగన్‌రెడ్డి మూయించింది వాస్తవం కాదా? చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో పెట్టుబడిపెట్టాలనుకున్న సంస్థలు, పరిశ్రమలు ఎటుపోయాయి? కియా అనుబంధ పరిశ్రమలు, లులూగ్రూప్, టీసీఎల్, అదానీ, తాజాగా జాకీ సంస్థ రాష్ట్రం విడిచిపోవడానికి ఈ ముఖ్యమంత్రి అవినీతికారణం కాదా?

### జగన్ రెడ్డికి వ్యాపారులంటే ఎందుకింత కక్ష?

ఆదివారం కూడా వ్యాపారంచేసుకోండి అంటున్న ప్రభుత్వం, జగన్‌రెడ్డి వస్తే మాత్రం ఎందుకు దుకాణాలు మూయిస్తోంది? జగన్‌రెడ్డికి వ్యాపారులంటే ఎందుకింత కక్ష? వ్యాపారులపైవేధింపులు ఆపకపోతే ఊరుకునేదిలేదు. ప్రభుత్వం వ్యాపారుల్ని వేధిస్తుంటే, సాక్షి పత్రికలో మాత్రం డివిజన్లలో వ్యాపారుల సలహామండలి అంటూ తప్పుడురాతలు రాయిస్తారా? డివిజన్ స్థాయిలో వ్యాపారుల నుంచి మరింత వసూలు చేయడానికే జగన్‌రెడ్డి సలహా మండళ్లు అంటున్నాడా? కరోనా సమయంలో ఏనాడైనా జగన్ రెడ్డి వ్యాపారుల గురించి మాట్లాడాడా? వారి పరిస్థితి ఏమిటని ఆరా తీసి,ఒక్క వ్యాపారికైనా పైసా సాయంచేశాడా? చంద్రబాబు హయాంలో 5,13,351మందికి ఉద్యోగాలు



ఇచ్చి, 39,450 పరిశ్రమలు తీసుకొచ్చామని సవాల్ చేసి చెప్పగలం. జగన్‌రెడ్డి వచ్చాక ఎన్నిఉద్యోగా లిచ్చి, ఎన్నిపరిశ్రమలు తీసుకొచ్చాడో శ్వేతపత్రం విడుదల చేయగలడా?వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వాటికంటే పోగొట్టినవే ఎక్కువ. జగన్‌రెడ్డి ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకొని వాణిజ్య, వ్యాపారవర్గాలకు అండగా ఉంటే మంచిది. జేట్యాక్స్ వసూళ్లకోసం వ్యాపారుల్ని తగలబెట్టాలని చూస్తే రాష్ట్రం సర్వనాశనమవుతుంది. టీడీపీ వాణిజ్య విభాగం తరుపున, ప్రతి నియోజకవర్గానికి వెళ్లి, జగన్‌రెడ్డి వ్యాపారులపై బాదుతున్న వీర బాదుడిని వారికి వివరిస్తాం.

### రోశయ్య పేరుతో స్మృతివనం నిర్మించాలి

ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ, మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యపై జగన్‌రెడ్డికి అసూయ. ఇంత వరకు రోశయ్య పేరుతో స్మృతివనం ఏర్పాటు చేయడం జగన్‌రెడ్డికి చేతకాలేదు. రోశయ్య చనిపోయి సంవత్సరం కావొస్తోంది. ప్రభుత్వం రోశయ్య పేరుతో స్మృతివనం ఏర్పాటు చేయకుంటే, తామే ఏర్పాటు చేస్తాం. ఈ ప్రభుత్వం ఏనాడైనా కొణిజేటి రోశయ్యకు నివాళులు అర్పించిందా? ఒక రెడ్డి చనిపోతే ఇచ్చే విలువ, రోశయ్యకు ఈ ముఖ్యమంత్రి ఎందుకు ఇవ్వడంలేదు అని రాకేశ్ ప్రశ్నించారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకే

# సంక్షేమ హాస్టళ్ల పోరుబాట

- డిసెంబర్ 5న కలెక్టరేటర్ల ముట్టడి
- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్
- రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమానికి శ్రీకారం



విశాఖపట్నం (చైతన్యరథం), నవంబర్ 21: రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి డిసెంబరు 5 న అన్ని జిల్లాల కలెక్టరేట్ ల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి ప్రణవ్ గోపాల్ గారు పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. టిఎన్ఎస్ ఎఫ్ అధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ పోరు బాట కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా భాగంగా విశాఖలోని ఇసుకతోట బీసీ సంక్షేమ శాఖ వసతిగృహాన్ని టిఎన్ఎస్ ఎఫ్ నాయకులతో కలసి సందర్శించారు. వసతిగృహ భవనం చాలా వరుకు శిధిలావస్థకు చేరుకొని, పెచ్చులు ఊడిపోయే స్థితిలో ఉండటాన్ని గమనించిన ప్రణవ్... ఇదేనా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమమని ఆవేదన వ్యక్తం చేసారు. శిధిలావస్థకు చేరిన వసతిగృహాల్లో విద్యార్థులు ఉండటానికి భయపడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. వసతి గృహం నిర్వహణ సరిగా లేకపోవడంతో చాలావరకు పడిపోయే స్థితికి చేరుకుందన్నారు. ఇలాంటి భవనంలో విద్యార్థులను ఎలా ఉంచుతున్నారని వార్డెన్‌ను ప్రశ్నించారు. మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉందని, కనీసం దీపాలు కూడా లేని స్దితి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత తెదేపా హయంలో పెంచిన మెస్ చార్జీలనే ఇప్పటివరకు కొనసాగిస్తు న్నారని, దీంతో ధరలు పెరగటంతో నాణ్యతలేని ఆహా రాన్ని అందిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు విద్యార్థులకు ఎలాంటి సదుపాయాలు కల్పించలేదని ఆరోపించారు. ఈ నెల 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ సంక్షేమ హాస్టల్ పోరు బాట కొనసాగుతుందని, అన్ని వసతి గృహాలను సందర్శించి ఆయా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని, పరిష్కారమయ్యే వరుకు పోరాడతామని పేర్కొ న్నారు. కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ అధ్యక్షుడు ఎస్.రతన్ కాంత్, నాయకులు డి.ఈశ్వర్‌రావు,రవి, అవినాష్, భరత్, ప్రీతం భాస్కర్, తూర్పు తెదేపా మహిళా అధ్యక్షురాలు పి.ఉమారాణి తదితరులు పాల్గున్నారు.

### విజయవాడలో...



విజయవాడ నగరం సెంట్రల్ నియోజకవర్గంలో పాయకపురం సాంఘిక సంక్షేమ డిగ్రీ విద్యార్థుల వసతి గృహాన్ని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రాఘవ చరణ్, సెంట్రల్ నియోజకవర్గం అధ్యక్షులు మనోజ్ కుమార్, పార్లమెంట్ అధికార ప్రతినిధి బుగ్గత రాజశేఖర్, నాయకులు అఖిల్, ప్రేమ్ రాహుల్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### గుడివాడలో...



సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా గుడివాడ నియోజకవర్గంలో సంక్షేమ హాస్టళ్లను టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పరిశీలించి అక్కడ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి, గుడివాడ నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ జబ్బీన్, టిఎన్ఎస్ ఎఫ్ నాయకులు సురేంద్ర, పాపారావు, సూరిబాబు, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

### దెందులూరులో...

సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని టిఎన్ ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. అక్కడున్న విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



### తిరుపతిలో టిఎన్ఎస్ఎఫ్ నేతల అరెస్టు

సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా చెన్నారెడ్డి కాలనీలో ఎస్సీ హాస్టల్ ని సందర్శిస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నేతలను అలిపిరి పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, ప్రధాన కార్యదర్శి అశోక్, ఆర్కే వెంకటేష్ యాదవ్ తదితరులను స్టేషన్ కు తరలించారు.



# టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టళ్ల పోరుబాట

## జమ్మలమడుగులో...



సంక్షేమ హాస్టల్ పోరు బాట కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గం లోని వెల్ఫేర్ హాస్టళ్లను టిఎన్ ఎస్ఎఫ్ నేతలు పరిశీలించారు. కడప జిల్లా జమ్మమడుగు నియోజకవర్గంలోని వెల్ఫేర్ హాస్టల్ లో బల్బు హెూల్డర్స్ పనిచేయక పోవడంతో స్కేలుతో వెలిగిస్తునామని విద్యార్థులు తెలిపారు. సరైన రూంలు లేక విద్యార్థులు బాల్కనీలోనూ, ఆరుబయట పడుకుంటున్నామని,చలికి వణికిపోతున్నామని, మరో వైపు దోమలు బెడదతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు నేతల ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కడప పార్ల మెంట్ అధ్యక్షులు గొరిగెనూరు సుధీర్ రెడ్డి, జమ్మల మడుగు నియోజకవర్గ అధ్యక్షడు తలారి రంగనాథ్, పార్లమెంట్ కార్యదర్శి భాను, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఉపేంద్ర, నియోజకవర్గ కార్యదర్శి మల్లేష్ నైక్, ఈశ్వర్ నైక్, తదితరుల పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో..




సంక్షేమ హాస్టళ్ల పోరుబాటలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలోని ఎస్.సి సంక్షేమ బాలుర హాస్టల్ ను టిఎన్ ఎస్ఎఫ్ నేతలు సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు కురుబ జగదీష్ , టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజుల నాయుడు, పుట్టపర్తి నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాస్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శబరీష్ నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి ఇర్షాద్, పార్లమెంట్ కార్యదర్శి ప్రకాష్ నాయుడు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శులు భార్గవ్ నాయుడు, నరేంద్ర, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చుండూరులో...



బాపట్ల పార్లమెంట్టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మొవ్వ శరత్ చ%శీ%ద్ర ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ పోరు బాటలో భాగంగా వేమూరు నియోజకవర్గం చు%శీ%డూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ హాస్టల్ని టిఎన్ ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలసి సమస్యలు తెలుసుకున్నారు. టాయిలెట్ డోర్స్ సరిగా లేవని, కాస్మోటిక్స్ రాక పోవటం వలన బాగా ఇబ్బందిగా ఉందని, దోమలు బెడద ఎక్కువగా ఉండటంతో అనారోగ్యం పాలవుతున్నామని విద్యార్థులు వాపోయారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని టిఎన్ ఎస్ఎఫ్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బోరుగడ్డ ఆనంద్, బాపట్ల పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ సెక్రటరీ పరిశా గోపి, టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు మద్దు అనిల్, శివ, దానియేలు, దేవరపల్లి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో



సంక్షేమ హాస్టళ్ల పోరుబాటలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఎస్.సి సంక్షేమ బాలుర హాస్టల్లో టిఎన్ఎస్ఎఫ్ నేతలు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి హాస్టల్ లోనే విద్యార్థుల తో పాటు బస చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు తెరపల్లి సాయిదీపక్, టీఎన్ఎస్ఎఫ్ రాజమండ్రి రూరల్ అసెంబ్లీ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, రాజా నగరం అసెంబ్లీ అధ్యక్షులు కిరణ్సాయి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో...

రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సంక్షేమ హాస్టల్ పోరు బాటలో భాగంగా అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్ బీసీ హాస్టల్‌ను టిఎన్ ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అనంతపూర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బాలా లోకేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహ, కార్యదర్శి జిమ్ము శివ, నరేష్, ఓబుల్ రెడ్డి, నందు కిషోర్, వినయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరులో

తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ ఆదేశాలు మేరకు సంక్షేమ హాస్టళ్ల పోరు బాట కార్యక్రమంలో భాగంగా చిత్తూరు పార్లమెంట్ పరిధి లోని పలమనేరు నియోజకవర్గంలో ఉన్న ఎస్సీ హాస్టళ్లను టిఎన్ ఎస్ఎఫ్ నేతలు సందర్శించి సమస్యలు తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు త్యాగరాజు, టిఎన్ ఎస్ఎఫ్ పలమనేరు నియోజకవర్గ అధ్యక్షులు మురళి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ



# అన్నివర్గాల ప్రజలతో మమేకమై సమస్యలపై పోరాడండి!

## వరంగల్ జిల్లా ముఖ్యనేతలతో జ్ఞానేశ్వర్ సమావేశం

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 21: పార్టీ నేతలు అన్నివర్గాల ప్రజలతో మమేకమై సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు చేరువకావాలని తెలుగుదేశంపార్టీ తెలంగాణా రాష్ట్రఅధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ ఎన్టీ ఆర్ భవన్‌లో వరంగల్‌పార్లమెంటు పరిధిలోని ముఖ్య నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... పేదలకు ఇళ్ల నిర్మాణాన్ని తీవ్రనిర్లక్ష్యం చేస్తున్నారు. 26లక్షల ఇళ్లు అవసరం కాగా, 20వేల ఇళ్లు కూడా ఇప్పటివరకు పేదలకు ఇవ్వలేదు. హాస్టళ్లలో పురుగుల అన్నం, కుళ్లిన కూరలు తినలేక విద్యార్థులు రోడ్డెక్కుతున్నారు. రూ.3,500 కోట్ల రూపాయల మేర ఫీజులు పెండింగ్‌లో పెట్టారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారని అన్నారు. భారీవర్షాల కారణంగా దెబ్బతిన్న పత్తిరైతులను ఆదుకునేవారు లేరు. ధాన్యం కొనుగోళ్లలో తీవ్రజాప్యం చేస్తున్నారు. ధాన్యంతెచ్చి నెలరోజులైనా కాటావేయడం లేదు. తేమ,తాలు,తరుగు అంటూ సాకులు చూపుతూ రైతులనువేధిస్తున్నారు. ధరణి పోర్టల్ లోపాలు ప్రజలకు ప్రాణాంతకంగా మారాయి. వీటన్నింటిపై నియోజకవర్గ స్థాయిలో ప్రజాందోళనలను ముమ్మరం చేయాలి. బాధిత ప్రజలకు అండగా నిలవాలని కోరారు.

రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు,జిల్లాల్లో అభివృద్ధి, సంక్షేమంపై చర్చించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ఎనిమిదేళ్లలో వరంగల్ ప్రజలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలుజరిగాయో నివేదికలరూపంలో పంపాలని, సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు ప్రణాళికలు రూపొందించుకొని ముందుకుసాగాలని సూచించారు.

### పార్లమెంటుపార్టీ అధ్యక్షుడి కోసం అభిప్రాయసేకరణ

వరంగల్‌పార్లమెంటు నియోజకవర్గపార్టీ అధ్యక్షుని ఎంపిక కోసం ముఖ్యనేతల నుంచి అభిప్రాయాలను సేకరించారు. త్వరలోనే వరంగల్ పార్లమెంటు టిడిపి అధ్యక్షుడ్ని నియమిస్తామని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఖాళీలను వెంటనే భర్తీచేయ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి,రాష్ట్రప్రధాన కార్యదర్శులు జక్కలి ఐలయ్యయాదవ్,రాజునాయక్,గన్నోజుశ్రీనివాసాచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి జాటోతు ఇందిర, నాయకులు సాంబయ్య, రవీందర్, రహీం, ఖాదర్‌వలీ, సురేఖ, విద్యాసాగర్‌రావు, ప్రభాకర్ తది తరులు పాల్గొన్నారు.





# మారేడుమల్లి కస్తూర్బా విద్యార్థులకు టిడిపి నాయకుల పరామర్శ

**అత్యున్నత వైద్యం అందించాలని గడ్డి పద్మావతి డిమాండ్**

హైదరాబాద్(చైతన్యరథం), నవంబర్ 21: మారేడుపల్లి కస్తూర్బా జూనియర్‌కళాశాలలో విషవాయువు లీకై అస్వస్థత పాలైన విద్యార్థులను తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గడ్డి పద్మావతి పరామర్శించారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి యశోద హాస్పటల్‌ను సందర్శించారు. ఇద్దరి పరిస్థితి ఇంకా సీరియస్‌గానే ఉండటం పట్ల ఆవేదన చెందారు. విషవాయువు లీకేజి ఎలా జరిగిందని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. కాలేజి పరిసరాల్లో అధ్వాన పారిశుద్యమే ఈఅనర్థాలకుకారణంగా పద్మావతి ధ్వజ మెత్తారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవ డంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలు, వెల్ఫేర్ హాస్టళ్లను నిర్లక్ష్యం చేస్తున్నారని, నాణ్యమైన ఆహారం, రక్షిత తాగునీరు,పారిశుద్యం,కనీస సదుపాయాల కల్పనలో ఘోరంగా విఫలం అయ్యారని విమర్శించారు.





టిడిపి హయాంలో పరిశుభ్రత-పచ్చదనానికి ప్రతి ఏటా వరుసగా అనేకమార్లు అవార్డులు వచ్చేవని, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా దేశంలోనే నంబర్‌వన్‌గా హైదరాబాద్‌ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా సీఎం నారా చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దారని, ప్రతి డివిజన్‌లో సుందరమైన పార్కుల అభివృద్ధి ద్వారా పర్యావరణం కాపాడారని, అలాంటిది ఇప్పుడిలాంటి దుర్ఘటనలకు నెలవుకావడంపై ఆవేదనచెందారు. అస్వస్థతకు గురైన విద్యార్థులందరికీ అత్యున్నత వైద్యం అందించాలని, మళ్లీ ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పద్మావతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్‌టిడిపి నాయకులు పెద్దోజు రవీంద్రాచారి, కట్టా రాములు, కంటోన్మెంట్ నియోజకవర్గ నాయకులు అనిల్‌కుమార్, శ్రీనివాస్, రాజు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ముద్రను ఎవరూ చెరపేయలేరు!

**తెలంగాణ ప్రజల గుండెల్లోనుంచి తొలగించలేరు**
**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని**

**హైదరాబాద్(చైతన్యరథం),నవంబర్ 21:** కూకట్‌పల్లి డివిజన్ ఏబీవీపి పురం కాలనీలో తెలుగుదేశం పార్టీ జెండాను రాష్ట్రపార్టీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి నందమూరి సుహాసిని మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల అరాచకాలు పెరగడం పట్ల ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్టీఆర్ విగ్రహాలపై అపచారాలకు పాల్పడటం,పార్టీ జెండా స్థూపాలను కూలగొట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడటాన్ని ఖండించారు. టిడిపి అంటే పేదల పార్టీ, బాధితులకు అండగా ఉండే పార్టీ.. సేవాభావానికి మారు పేరని అన్నారు. ప్రజాసేవకే రాజకీయాలు తప్ప అధికారం ముసుగులో అరాచకాల కోసం కాదు. బడుగు బలహీనవర్గాలే టిడిపికి వెన్నెముక. రెండు తెలుగు రాష్ట్రాల్లో బీసిలే టిడిపి అధ్యక్షులే ఉన్నారు. తెలంగాణలో కాసాని జ్ఞానేశ్వర్, ఏపిలో అచ్చెన్నాయుడిని అధ్యక్షులుగా గౌరవించిన పార్టీ టిడిపి. ఏకార్యకర్త నిరాశ పడవద్దు, తప్పకుండా మార్పు అనేది వస్తుంది, కాక పోతే కొంచెం టైమ్ పదుతుందని చెప్పారు. టిడిపి చేసిన అభివృద్ధిని ఎవరూ తుడిపేయలేరు,తెలంగాణ ప్రజల గుండెల్లో నుంచి టిడిపిని తొలగించలేరు.టిడిపిని,తెలంగాణను ఎవరూ వేరుచేయలేరని సుహాసిని పేర్కొన్నారు.

తెలంగాణ అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా తెలుగుదేశంపార్టీ వల్లనేసాధ్యం అవుతుందని సుహాసిని పేర్కొన్నారు. తెలంగాణలో పల్లెపల్లెనా, వార్డువార్డునా టిడిపి అభివృద్ధి ముద్ర కనిపిస్తుంది. పాఠశాల భవనాలు, ఆసుపత్రులు, ఇంజనీరింగ్ కాలేజీలు, సిమెంట్ రోడ్లు, ఫ్లైవోవర్లు, అవుటర్ రింగురోడ్డు, శంషాబాద్ విమానాశ్రయం, సాగర్ నుండి నగరానికి కృష్ణాజలాలు, నీటిపారుదల ప్రాజెక్టులు, హైటెక్ సిటీ, సైబరాబాద్ వంటివన్నీ తెలుగుదేశం చేసినవేనని ఆమె గుర్తుచేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం తపించే తెలుగుదేశంపార్టీకి అందరూ అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.





ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ ఇన్‌ఛార్జి రామోజు శివకుమార్, వివేకానంద నగర్, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వెంకట్రావు, వెంకటయ్య, ఎన్ఎస్ రాజు,ఆంజనేయులు,అనూప్, వెంకట్రావు, యాదగిరి, కోటేశ్వర రావు, కిషోర్, రేవంత్, పవన్, జయరామ్, గుణ, జీవన్, రాజేశ్, టిఎన్ఎస్ఎఫ్ చేవెళ్ల, మల్కాజిగిరి పార్లమెంట్ నాయకులు సాయిరామ్, సందీప్, సిరాజ్, ఉత్తమ్ పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయం

## వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం సేవలను కొనియాడిన శ్రీనివాసరెడ్డి

వాషింగ్టన్: వాషింగ్టన్ డిసిలో గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం నూతన కార్యవర్గ పరిచయ వాషింగ్టన్‌లో జరిగింది.ఈ కార్యక్రమానికి తానా పూర్వ అధ్యక్షులు సతీష్ వేమన అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ వాషింగ్టన్ తెలుగుసాంస్కృతిక సంఘం(GWTCS) నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణ ఈ సంస్థకు పేరుప్రతిష్టలు తీసుకురావడానికి, కృష్ణ లాం తెలుగువారికి మరింత గుర్తింపు తెస్తారని ఆకాంక్షించారు. అమెరికాలో ఉన్న ప్రవాసాంధ్రులు తెలుగుభాషను బతికిస్తున్నారు. రాష్ట్రంలో పాలకపక్ష అనుభవరాహిత్యం వలనవిద్యారంగం నిర్వీర్యమైపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఇంగ్లీష్ బాష మోజులో మాతృ భాషను మర్చిపోతున్నారు. ఏ జాతి అయితే తన మాతృభాషను, సంస్కృతి, సంప్రదాయాలను మర్చిపోతుందో ఆజాతి అంతరించి పోతుందన్నారు. అమెరికా రాజకీయాల్లో తెలుగువారు రాణించి ఇక్కడ చట్టసభల్లో ప్రాధాన్యత పెంచాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు కృష్ణ లాం మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు. రాబోయే 50వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. సాంస్కృతిక సేవ కార్యక్రమాలతోపాటు సామాజిక సేవాకార్యక్రమాలను క్రమం తప్పకుండా ప్రతివారం నిర్వహిస్తామన్నారు.



తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన మాట్లాడుతూ తెలుగువారి చరిత్ర అమెరికా పేజీల్లో సువర్ణాక్షరాలతో లిఖించే రోజులు వచ్చాయన్నారు. తెలుగువారు అనేకమంది ఇక్కడ చట్టసభలకు ఎన్నికయ్యారు. తెలుగింటి ఆడపడుచు అరుణా మిల్లర్ కాట్రగడ్డ మేరీలాండ్ రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికవ్వడం తెలుగువారు గర్వించదగ్గ విషయమన్నారు. గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ మితభాషి, హితభాషి, మృదుస్వభావం కలిగిన కృష్ణ తప్పక తెలుగువారి కీర్తి ప్రతిష్టలు పెంచుతారన్నారు. భాష, నాగరికత మారినా తెలుగువారు తమ సంస్కృతి,సంప్రదాయాలను, పండుగలను మర్చి పోకుండా క్రమం తప్పకుండా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.తెలుగుబాషా తియ్యదనాన్ని, తెలుగుజాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెబుతున్నారని కొనియాడారు.తొలుత ఇప్పటివరకు జిడబ్ల్యుటిసిఎస్ అధ్యక్ష బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించిన సాయి సుధ పాలడుగుకు వీడ్కోలు చెబుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవి అడుసుమల్లి, కార్యదర్శి సుశాంత్ మన్నే, కోశాధికారి భాను మాగులూరి, సాంస్కృతిక ఉపాధ్యక్షులు సుష్మ అమృతలూరి, సాంస్కృతిక కార్యదర్శి శ్రీవిద్య సోమ, యూత్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గంగా, సంయుక్త కార్యదర్శి కార్తీక్ కోమటి, సంయుక్త కోశాధికారి విజయ్ అట్లూరి, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ చంద్ర మల్లావత్తు, ప్రవీణ్ కొండక, ఫణి తాళ్లూరి, యాష్ బొద్దులూరి, రాజేష్ కాసారనేని, ఉమాకాంత్ రఘుపతి, వాషింగ్టన్‌లోని తెలుగు ప్రముఖులు మన్నే సత్యనారాయణ, త్రిలోక్ కంతేటి, ప్రదీప్ గొర్నేని, సత్య సూరపనేని,సునీల్ సింగ్, అనీల్ ఉప్పలపాటి, ప్రదీప్ గుత్తా, అశోక్ దేవినేని, సాయి బొల్లినేని, శ్రీనివాస్ చావలి, బాబురావు, కిషోర్ కంచర్ల, రవిపులి, శ్రీనివాస్ పెండుర్తి పాల్గొన్నారు.






# అంతర్జాతీయ విమాన ప్రయాణికులకు శుభవార్త

న్యూఢిల్లీ, నవంబరు 21: భారత్‌కు వచ్చే అంతర్జాతీయ విమాన ప్రయాణికులకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సోమవారం ఒక శుభవార్త తెలిపింది. అంతర్జాతీయ ప్రయాణికులు ఇకపై కోవిడ్ వ్యాక్సినేషన్‌కు సంబంధించిన స్వీయ డిక్లరేషన్ ఫారాలను ఎయిర్ సువిధ పోర్టల్‌లో పూరించవలసిన అవసరం లేదు. సోమవారం అర్ధరాత్రి నుంచి ఇది అమల్లోకి వస్తుంది. ఈమేరకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా కరోనా కేసులు తగ్గడం, వ్యాక్సినేషన్‌లో గణనీయమైన పురోగతి కొనసాగుతున్నందున్న కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గతంలో జారీ చేసిన ఆదేశాలను సవరించినట్లు అందులో పేర్కొంది. అయితే, భవిష్యత్తులో కరోనా పరిస్థితులకు అనుగుణంగా ఈ నిర్ణయాన్ని సమీక్షిస్తామని తెలిపింది.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో 5 టీవీ చానళ్లకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

ఢిల్లీ,నవంబరు 21: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో 5 టీవీ ఛానళ్లకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రిపబ్లిక్ టీవీ, ఇండియా టుడే, జీ న్యూస్, టైమ్స్ నౌ, ఏఎన్ఐ ఛానళ్లు జాబితాలో ఉన్నాయి. సీబీఐ,ఈడీ అడగనివాటిని కూడా అడిగినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు ఈ ఛానళ్లపై అభియోగం ఉంది. ఈ 5ఛానెల్స్ వార్తా నివేదికలను పరిశీలించాలని న్యూస్ బ్రాడ్ కాస్టింగ్ అండ్ డిజిటల్ స్టాండర్డ్స్ అథారిటీ(ఎన్బీడీఎస్ఏ)ని కోర్టు ఆదేశించింది. ప్రసారాలు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నాయా లేవా అనే విషయాన్ని తెలియజేయాలని ఢిల్లీ హైకోర్టు తెలిపింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో పెద్ద వ్యక్తుల ప్రమే యం ఉందని సీబీఐ స్పష్టం చేసింది. ఈ కేసులో ఈడీ ఇప్పటికే కొందరిని అరెస్టు చేసి విచారిస్తుండడంతోపాటు మరికొందరికి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.

కాగా,ఈ కేసులో ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్న అరబిందో ఫార్మా కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్రా రెడ్డి భార్య, జెట్ సెట్ గో ఏవియేషన్ లిమిటెడ్ సీఈవో కనికా టెక్రివాల్ రెడ్డి శనివారం, ఆదివారం కూడా ఈడీ కార్యాలయానికి వెళ్లి వచ్చారు. అయితే, తన భర్తను సాయంత్రం వేళలో కలుసుకునేందుకు అనుమతించాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు ఇచ్చినందునే ఆమె వెళ్లినట్లు చెబుతున్నారు.

# బోల్తా పడిన బస్సును చేతులతో ఎత్తిన ఆర్మీ జవాన్లు

శ్రీనగర్, నవంబరు 21: జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్‌లో బోల్తాపడిన బస్సును భారత సైన్యం క్రేన్ కోసం వేచి ఉండకుండా, ఎలాంటి యంత్ర సాయంలేకుండా ఒట్టి చేతులతో ఎత్తి పైకి లేపి నిలబెట్టారు. ఆర్మీ జవాన్లకు కొందరు స్థానికులు కూడా సహాయం చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# కర్ణాటకలో బీజేపీ ఎమ్మెల్యేను చితకబాదిన ప్రజలు

## రాజకీయ కుట్రతో నాపై దాడి: ఎమ్మెల్యే ఆరోపణ



మూడిగెరె(కర్ణాటక), నవంబరు 21: కర్నాటకలో ని చిక్‌మంగళూరు జిల్లా హల్లెమనే గ్రామంలో మూడి గెరె బీజేపీ ఎమ్మెల్యే కుమారస్వామిని సోమవారం స్థానిక ప్రజలు తీవ్రంగా చితకబాదారు. ఆయన దుస్తు లను చింపేశారు. ఈ సంఘటన చిక్‌మంగళూరులో కలకలం రేగింది. తమకు సమాధానం ఇవ్వకుండా ఎమ్మెల్యే మిన్నకుండి పోవడమే ప్రజల ఆగ్రహానికి కారణమని స్థానికులు చెప్పారు. సెక్యూరిటీ గార్డులు ఆయనను కారులో ఎక్కించి క్షేమంగా తరలించారు.

కుందూరుకు చెందిన శోభ ఇటీవల గడ్డి కోసేందుకు వెళ్లగా ఏనుగు దాడి చేయడంతో ఆమె చనిపోయింది. దీనిపై గ్రామస్థులు ఆందోళనకు దిగారు. ఆమె కుటుంబీకులను పరామర్శించేందుకు ముదిగెరె ఎమ్మెల్యే కుమారస్వామి వెళ్లరు. బాధితమహిళ ఇంటివద్ద గుమిగూడిన గ్రామస్థులుఆయనను ఇంటిలోకి వెళ్లనీయ కుండా అడ్డుకున్నారు. ఏనుగుల దాడులను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సమాధానం చెప్పకుండా మిన్న కుండి పోయారు. దాంతో ఆగ్రహించిన ప్రజలు ఆయన చొక్కా చించి కొట్టారు. ఆయన కారును కూడా ధ్వంసం చేశారు. సెక్యూరిటీ గార్డులు కల్పించుకుని ఆయనను కారులో క్షేమంగా పక్కకు తీసుకెళ్లారు. తనపై గ్రామస్థులు పథకంప్రకారం దాడిచేశారని,దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే కుమారస్వామిచెప్పారు. ఏనుగుల దాడిని అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పేలోపుగా ఒకవర్గం వారు తనపై దాడిచేశారని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అందరి చేతుల్లో కర్రలు ఉన్నాయని, తనను తరముకుంటూ వెంబడించారని ఎమ్మెల్యే చెప్పారు. పరిగెత్తుకుంటూ వెళ్లి తాను కారులో కూర్చున్నానని, కారు పై చాలా రాళ్లు విసిరారని వివరించారు. ఇది ఏనుగు కేసు కాదని, రాజకీయదాడి అని చెప్పారు. పోలీసుల పై కూడా అల్లరి మూకలు రాళ్లు రువ్వారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి కూడా చేశారు.

ఈ కేసుకు సంబంధించి ఎనిమిది మందిపై కూడా కేసు నమోదు చేశారు. తాను ఎన్నికల్లో పోటీ చేయకూడదని కుట్ర చేసి దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. తనపై దాడి జరిగిన ఫొటోను ఆయన మీడియాకు విడుదల చేశారు. ఇది పోలీసుల వైఫల్యం అని ఆయన మండిపడ్డాదరు. 10 మంది పోలీసులు మాత్రమే ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరికీ ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఓ ఎమ్మెల్యేపై ఇలా దాడి జరగడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి. ప్రజలే దాడి చేశారా లేక ప్రజలపేరుతో రాజకీయ దాడిచేశారా అనేది విచారణలో తేలవలసి ఉంది.




# ఫుట్ బాల్ జగజ్జేతకు బడ్వైజర్ బంపరాఫర్

## గెలిచే దేశానికి అదనంగా బీర్ సరఫరా



ఖతార్: ఫుట్ బాల్ ప్రపంచ కప్ గెలిచిన దేశానికి అదనంగా బీర్ ను అందజేయనున్నట్లు ప్రముఖ బీరు ఉత్పత్తిదారు బడ్వయిజర్ ప్రకటించింది. వాటిని ఎవరు పొందుతారో చూస్తామంటూ ఆ కంపెనీ ట్వీట్ చేసింది. ఆల్కహాల్ వినియోగాన్ని తీవ్రంగా నియంత్రించే ఇస్లామిక్ రాజ్యమైన ప్రపంచ కప్ హోస్ట్ లతో చర్చల తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫుట్‌బాల్ ప్రపంచ పాలకమండలి తెలిపింది. ఈవెంట్‌కు స్పాన్సర్‌గా ఉన్నప్పటికీ ఎనిమిది ప్రపంచ కప్ స్టేడియాల చుట్టూ బీర్ అమ్మకాలను ఖతార్ నిషేధించగా, తాజాగా యు-టర్న్ తీసుకుంది. ఈ ఆశ్చర్యకరమైన నిర్ణయానికి ఎటువంటి కారణం చెప్పలేదు కానీ మీడియా నివేదికల ప్రకారం ఈ విషయంలో ఖతార్ పాలక కుటుంబం జోక్యం చేసుకున్నట్లు పేర్కొంది. ఫాక్స్ స్పోర్ట్స్ నివేదిక ప్రకారం బీర్ నిషేధం తర్వాత ఫిఫా $ 70 మిలియన్ల నష్టాన్ని ఎదుర్కొంటోంది. ఈ ప్రపంచ కప్ కోసం ఫిఫాతో బడ్వయిజర్ బ్రాండ్ సుమారు $112 మిలియన్ విలువైన ఒప్పందాన్ని కలిగి ఉంది. బడ్‌వైజర్ 2026 ప్రపంచ కప్ కోసం $170 మిలియన్ల విలువైన ఒప్పందాన్ని కూడా కలిగి ఉంది. ప్రపంచ కప్ కోసం ఖతార్ పది బిలియన్ల డాలర్లను వెచ్చించింది. 29 రోజుల టోర్నమెంట్ కోసం ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది అభిమానులు దేశాన్ని సందర్శిస్తారని అంచనా వేసింది. కానీ దాని కఠినమైన సంస్కృతి, సాంప్రదాయ నియమాలు అంతర్జాతీయంగా ఫుట్‌బాల్ క్రీడాభిమానులకు, సందర్శకులకు ఇబ్బందికరంగా మారాయి. ప్రపంచ కప్ మ్యాచ్‌లలో ఆంక్షలు మా నియంత్రణకు మించినవని బడ్‌వైజర్ శుక్రవారం తెలిపింది. ఫిఫా, ఆతిథ్య దేశం ఖతార్ స్టేడియంల చుట్టూ బీర్ అమ్మకాలు ముందుకు సాగవని తొలుత ప్రకటించడంతో బడ్వయిజర్ చిక్కుల్లో పడింది. తాజా నిర్ణయంతో బడ్వయిజర్ ఊపిరి తీసుకుంది. ఫుట్‌బాల్ ప్రపంచ గవర్నింగ్ బాడీ భాగస్వాములుగా మా వినియోగదారులతో ఫుట్‌బాల్‌ను జరుపుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఫిఫా ప్రపంచ కప్ ప్రచారాల క్రియాశీలత కోసం మేము ఎదురుచూస్తున్నామని ప్రపంచంలోనే అతిపెద్ద బ్రూవర్ అయిన ఎబి ఇన్బేవ్ ప్రతినిధి తెలిపారు.

# ఇండోనేషియాలో భారీ భూకంపం

## 56 మంది మృతి, 700 మందికిపైగా గాయాలు

ఇండోనేషియా: ఇండోనేషియాలో సోమవారం సంభవించిన భారీ భూకంపం వల్ల 56 మంది మరణించారని తాజాగా సమాచారం అందుతోంది. ఈ భూకంపం వల్ల 700 మందికి పైగా గాయపడ్డారని అంచనా వేస్తున్నారు. రాజధాని జకార్తా సహా పరిసర ప్రాంతాల్లో భూకంపం వల్ల ప్రజలు భయాందోళనలకు గురై ఇళ్లలో నుంచి బయటకు వచ్చారు.

పశ్చిమ జావా ద్వీపంలోని నసియాంజూర్ ప్రాంతంలో 49 సెకన్లపాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్ పై 5.6నుంచి 6.9 నడుమ తీవ్రత నమోదైంది. భూకంపం కారణంగా వేలాది ఇళ్లు నేలకొరిగాయి. భారీ భవనాలు నేలలో కూరుకుపోగా, ఓ పాఠశాల ధ్వంసమైంది. భయంతో జనం రోడ్లపైకి పరుగులు తీశారు. భవనాల శిథిలాల నడుమ మరికొందరు చిక్కుకొని ఉంటారని అంచనావేస్తున్నారు. వెలికితీత పూర్తయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఆస్తినష్టం భారీస్థాయిలో సంభవించింది.

అధికారులు కూడా వెంటనే అప్రమత్తమై భవనాలను ఖాళీ చేయించారు. అక్కడి లోకల్ వార్తా సంస్థల వివరాల ప్రకారం భూకంపం తీవ్రత రెక్టర్ స్కేల్ మీద 5.6గా ఉందని, ఆ భూకంప కేంద్రం జావాలోని సియాంజూర్‌లో ఉందని చెబుతున్నారు. ఇక గాయాలతో ఆసుపత్రికి తీసుకువెళ్లాక అక్కడ ఒక 20 మంది మరణించారని ఓ అధికారి తెలిపారు. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మరోపక్క భూకంపానికి సంబంధించిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# జగన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ పరిస్థితి దారుణం

● గుంటూరులో పేద మైనార్టీ బాలికలకు దుప్పట్లు పంపిణీ చేసిన నసీర్




గుంటూరు (చైతన్యరథం) నవంబరు 21: జగన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ పరిస్థితి మరి దారుణంగా తయారైందని, విద్యార్థులు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పొన్నూరు రోడ్డులోని బారా ఇమామ్ పంజా మైనారిటీ బాలికల వసతిగృహం నందు 80 మంది బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లలో పరిస్థితులపై విద్యార్థులు ఇదేం ఖర్మ... హాస్టల్‌లకు అని అంటున్నారని, చలి విపరీతంగా పెరిగిన కనీసం పడుకోవడానికి, కప్పుకోవడానికి దుప్పట్లు కూడా అందించలేకపోవడం, 80మంది ఉండే మైనారిటీ బాలికల హాస్టల్‌లో రాత్రి పూట లైట్ లు పనిచెయ్యకపోవడం, కనీసం మంచి నీటి సరఫరా లేకపోవడం ఈ ప్రభుత్వ దుస్థితికి కారణమన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నూరే శ్రీనివాసరావు, సలీం, పఠాన్ జమీర్, వేములకొండ శ్రీనివాస్, గోల్డ్ రఫీ, హుస్సేన్, గాలి సతీష్, హఫీజ్, అన్వర్, ఉస్మాన్, కంచర్ల ధర్మతేజ బ్రహ్మసాని శ్రీనివాసరావు, నరేంద్ర, వలి, ఉస్మాన్, రియాజ్, ఎర్రబాబు,సోమయ్య, బీరం శ్రీనివాసరావు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

● శింగనమల టీడీపీ ఇన్‌ఛార్జ్ బండారు శ్రావణి ఆధ్వర్యంలో అధికారులకు వినతి



శింగనమల (చైతన్యరథం) నవంబరు 21: అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండలం గ్రామపంచాయతీలోని జనచైతన్య నగర్ కాలనీ యందు మురికి కాలువలు ఏర్పాటు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని డి.ఆర్.ఓ. గాయత్రికి శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ బండారు శ్రావణి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బండారు శ్రావణి మాట్లాడుతూ 2017-18 సంవత్సరంలో మంజూరైన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు 1,50,000 రూపాయలు పూర్తిగా చెల్లించాలని అధికారులకు తెలిపారు. అలాగే అహుడ పరిధిలో 2018-19 సం. లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-ఎన్టీఆర్ పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు అర్హులు అయినప్పటికీ అనర్హులుగా పేర్కొంటూ రాజకీయాల కారణాలతో అధికారులు నమోదు చేసి ఇంటి బిల్లులు చెల్లించలేదు. అర్హులైన ఇంటి లబ్ధిదారులకు బిల్లు విషయంలో పునర్విచారణ చేసి హౌసింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జనచైతన్య నగర్ కాలనీలోని చర్చి దగ్గర దాదాపు 20 పేద కుటుంబాలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం నందు సి.సి. మురికి కాలువలు ఉన్నాయి. దాదాపు 100 కుటుంబాల ఇండ్లకు సంబంధించిన మురుగు నీరంతా చర్చి వద్ద గల మురికి కాలువలకు చేరుకుంటుంది. బయలు ప్రదేశం కావడంతో మురికి నీరంతా ముందుకు కదలడము లేదు. మురికి నీరంతా నిలబడి దోమలు వృద్ధి చెంది, దోమల కాటుకు గురి అయి విష జ్వరాలకు,ఇతర వ్యాధులకు ప్రజలు గురవుతున్నారు. అంతేగాక వర్షాలు అధికంగా కురిసినప్పుడు వర్షపు నీరు మురికి కాలువల నీరు కలిసి రోడ్డు మీద నిలబడి చిన్న నీటి వంక లాగా ఉంటుంది. ఇంకా వర్షాలు అధికమైనప్పుడు నీరంతయు ఇండ్లలో కూడా రావడంతో ఇక్కడ ప్రజలు మానసికంగా ఆందోళనకు గురవుతున్నారు. జన చైతన్య నగర్, పేదల కాలనీ యందు మురికి కాలువలు లేని చోట మురికి కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పాడేరు (చైతన్యరథం) నవంబరు 21: ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు, ఇసుక, పెట్రోలు, డీజిల్, ఇంటి, చెత్త పన్ను, నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారం పెంచిందని టీడీపీ నేత, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరీ ఆగ్రహం వ్యక్తం చేవారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు 2019లో నెలవారీ ఖర్చులకు రూ.11వేలు సరిపోయేదన్నారు. 2022లో రూ.20వేలకు పైగా ఖర్చువుతోందని తెలిపారు. సంవత్సరానికి ప్రతి కుటుంబం నుంచి జగన్ పన్నుల రూపంలో రూ.1.08లక్షలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

## రైతు గెలవాలి వ్యవసాయం నిలవాలి

అనంతపురం(చైతన్యరథం) నవంబరు 21: అనంతపురం పట్టణంలో బళ్లారి బైపాస్ ఎమ్‌వైఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన రైతు గెలవాలి వ్యవసాయం నిలవాలనే అంశంపై జోన్ 5 తెలుగు రైతు సమావేశంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతుందని, కనీస గిట్టుబాటు ధర కల్పించలేని స్థితిలో ఉండటం బాధాకరమన్నారు. పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి జివిపి నాయుడు, నియోజకవర్గం అధ్యక్షులు సంజీవరెడ్డి, తగరకుంట కృష్ణమూర్తి పాల్గొన్నారు

## బ్యాక్‌లాగ్ పోస్టులు విడుదల చేయాలి

● కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన టీడీపీ నేతలు



**కళ్యాణదుర్గం (చైతన్యరథం) నవంబరు 21:** బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఉ మామహేశ్వర నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ నేతలు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం తెలుగు యువత అధ్యక్షుడు నీలాస్వామి, ఐటీడీపీ మండల కోఆర్డినేటర్ రాజు, తెలుగు యువ నాయకుడు బోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2.30 లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీచేయాలి : నల్లబోతు నాగరాజు



**కడప (చైతన్యరథం) నవంబరు 21:** జగన్‌రెడ్డి తన ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌ను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని జిల్లా తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతు నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 2.30 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల్ని నిండా ముంచేశారని, గతంలో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగుల్ని మోసం చేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షల మంది యువత ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కె.కె చౌదరి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

కడప కలెక్టరేట్ ముందు తెలుగు యువత రాష్ట్ర, పార్లమెంట్ , అసెంబ్లీ కమిటీ సభ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.కె.చౌదరి, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్నాటి అమరనాథ్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతు నాగరాజు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దీన్ నాయకుల ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధికి కార్పొరేషన్ల ద్వారా రుణాలివ్వాలి, బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి,జిల్లాల వారీగా పారిశ్రామిక క్యారిడార్ ఏర్పాటు చేయాలి, తదితర డిమాండ్లతోనిరసన తెలిపి, తదనంతరం కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు.

## నిదులు మంజూరైనప్పటికీ నిర్మాణం చేపట్టకపోవడం దారుణం

● షాదీ మంజీల్ వెంటనే నిర్మించాలి : సాబీర్‌ఖాన్



**నెల్లూరు (చైతన్యరథం) నవంబరు 21:** జన్నత్ హుసేన్‌నగర్‌లో పాత షాదీ మంజీల్ తొలగించి నూతన షాదీ మాంజీల్ నిర్మాణం చేపట్టాలని, ఇప్పటికే నిర్మాణానికి సంబంధించిన అన్ని అనుమతులు గత ప్రభుత్వంలోనే మంజూరు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు నిధులు విడుదల చేయకపోవడం దుర్మార్గమని నెల్లూరు నగర మైనార్టీ అధ్యక్షుడు సాబీర్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు 2వ డివిజన్‌లో షాదీ మంజిల్ నిర్మాణం చేపట్టాలని సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశారు. 2018-19వ సంవత్సరంలో మంజీల్ నిర్మాణం కోసం టీడీపీ ప్రభుత్వం రూ.45 లక్షలు మంజూరు చేయడంతో పాటు స్టాండింగ్ కమిటీ ఆయోదం కూడా తెలపడం జరిగిందని, ఎన్నికల కోడ్ కారణంగా పనులు మొదలు కాలేదన్నారు. నిర్మాణానికి అన్ని అనుమతులు అప్పటి అధికారులు ఇచ్చినప్పటికి ఇప్పటి వరకు ఎటువంటి నిర్మాణాం చేపట్టేందుకు అధికారులు ముందకు రాకపోవడం బాధాకరమన్నారు. వెంటనే నిర్మాణాలు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరు రూరల్‌లో అబ్దుల్ అజీజ్ చేపట్టిన అభివృద్ధి పనులే తప్ప జగన్‌రెడ్డి ప్రభుత్వం సాధించింది శూన్యమన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సాబీర్ ఖాన్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అస్లాం సత్తార్, రబ్బాని, హుస్సేన్, అజీజుల్ల, తన్వీర్, రసూల్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించిన జగన్‌రెడ్డి ప్రభుత్వం

● తిరుపతిలో రోడ్డుపై మహిళ ప్రసవించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం



**తిరుపతి (చైతన్యరథం) నవంబరు 21:** తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సమీపంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. నెలలు నిండిన మహిళ ఒకరు ఆస్పత్రి సమీపంలోనే రోడ్డుపై ప్రసవించారు. గత కొన్ని రోజులుగా ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న మహిళకు నెలలు నిండటంతో నడిరోడ్డుపైనే ప్రసవించాల్సి వచ్చింది. ఘటనపై మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మన్నూరు సుగుణమ్మ స్పందించారు. నడిరోడ్డుపై మహిళ ప్రసవం గుండెను కలచివేస్తుందన్నారు. తోడుగా సహాయకులు లేరని పురిటి నొప్పులతో వచ్చిన మహిళలను ప్రసూతి ఆసుపత్రి సిబ్బంది చేర్చుకోకపోవడం దారుణమని, స్థానికులు దుప్పట్లు అడ్డుపెట్టి ప్రసవం చేయించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. ఇలాంటి దుస్థితిపై ఎలా చెపితే ఈ ప్రభుత్వానికి అర్థం అవుతుంది? ఇది కాదా వ్యవస్థల విధ్వంసం అంటే? ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ సుగుణమ్మ వ్యాఖ్యానించారు. బాధిత మహిళను పరామర్శించిన ఆమె ఆర్థిక సాయం చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ రోగుల్ని నడిరోడ్డుపై వదిలేసిందన్నారు. వైద్యరంగాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో దగాపడ్డ మత్స్యకారులు

● కాకినాడలో వినూత్నన నిరసన చేపట్టిన మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




**కాకినాడ (చైతన్యరథం) నవంబరు 21:** మూడున్నర ఏళ్లుగా మత్స్యకారులను నమ్మించి మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైకిరికి నిరసనగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి కార్యాలయం నందు నాడు తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు అందించిన సంక్షేమ పథకాలు నేడు వైసిపి ప్రభుత్వంలో మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయాలపై కాకినాడ సిటీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏ వర్గం కూడా సంతోషంగా లేరని, నిత్యం ప్రజల్ని పీక్కుతినడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. తన పాదయాత్రలో ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తి చేయలేని జగన్‌రెడ్డి... మత్స్యకారుల్ని మోసం చేస్తూ తమ వల్లే మత్స్యకారులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారని చెప్పుకోవడం సిగ్గుచేటున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాబు కావాలంటే బాబు రావాలి

● నిరుద్యోగులను నిండా ముంచిన జగన్‌రెడ్డి : శ్రీరామ్ చినబాబు



చిత్తూరు (చైతన్యరథం) నవంబరు 21: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో యువతకు ఉపాధి,ఉద్యోగాలు లేక కొంతమంది పొరుగు రాష్ట్రాలకు వలన వెళ్తుంటే మరికొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధికి కార్పోరేషన్ల ద్వారా రుణాలివ్వాలని, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, జిల్లాల వారీగా పారిశ్రామిక క్యారిడార్లు ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేస్తూ తెలుగు యవత ఆధ్వర్యంలో కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భాంగా చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు తెలుగు యువత నాయకులతో కలిసి శ్రీరామ్ చినబాబు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..... మూడున్నరేళ్ల నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేవు, కార్పోరేషన్ల ద్వారా స్వయం ఉఫాదికి రుణాలు అందించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్లకు నిధులు, విధులు లేకుండా జగన్ రెడ్డి వాటిని నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హాయంలో చంద్రబాబు నాయుడు కార్పోరేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, కాపు నిరుద్యోగ యువతకు బ్యాంకులా ద్వారా రుణాలు, ఇన్నోవా కార్లు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించారు. నిరుద్యోగులు స్వయం ఉపాధితో తమ సొంతకాళ్లపై నిలబడేలా చంద్రబాబు ప్రోత్సహిస్తే... జగన్‌రెడ్డి వాలంటీర్ల ఉద్యోగాలు కల్పించి గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. జగన్ రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో కార్పోరేషన్ల ద్వారా ఇంతవరకు కనీసం ఒక్కరికి కూడా రుణం ఇవ్వలేదు, స్వయం ఉపాధి కల్పించలేదు. కార్పోరేషన్ ద్వారా యువతకు రుణాలు ఇవ్వడం కాదు, కనీసం ఆ కార్పోరేషన్ల చైర్మన్లకు, డైరక్టర్లకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఉంది. కానీ జగన్ రెడ్డి మాత్రం మూడున్నరేళ్లలో కనీసం ఒక్కరంటే ఒక్కరికి కూడా కార్పోరేషన్ల ద్వారా రుణాలు, స్వయం ఉపాధి కల్పించలేదు. తాను అధికారంలోకి రాగానే ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రతి ఏటా ప్రతి ఏటా జవనరి 1 జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. కానీ మూడున్ననరేళ్ల నుంచి నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేస్తున్నారు. ప్రతి ఏటా మెగా డీఎస్సీ అని ఇంతవరకు కనీసం ఒక్క టీచర్ పోస్టు భర్తీ కూడా చేయలేదు. ప్రతి ఏటా 6500 పోలీసు ఉద్యోగాలు ప్రకటనలు చేస్తున్నారు ఇంతవరకు ఒక్క కానిస్టేబుల్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. టీడీపీ ప్రభుత్వంలో రూ.15 లక్షల కోట్ల ఎంవోయూలు కుదుర్చుకుని 34 లక్షల మంది ఉపాధి, ఉద్యోగావకాశాలకు ప్రణాళికలు రూపొంచటమేకాక 5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించింది. కానీ జగన్ రెడ్డి మాత్రం కమీషన్ల కోసం ఉన్న కంపెనీలు తరిమేసి వాటిల్లో పనిచేస్తున్నవారిని రోడ్డున పడేశారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్నారు, మూడున్నరేళ్లలో ఎన్ని కాంట్రాక్టులిచ్చారు? ఎంతమందిని ?కాంట్రాక్టర్లుగా తయారు చేశారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. 25 మంది ఎంపీలనిస్తే కేంద్రం మెడలు వంచి హెూదా తెస్తానని ప్రగల్బాలు పలికారు. ఇప్పుడు 36 మంది ఎంపీలుండి ఏం సాధించారు? తక్షణమే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్ల ద్వారా యువతకు రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని శ్రీరామ్ చినబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో రాష్ట్ర తెలుగుయువత నాయకులు, పార్థసారథి, హేమాద్రి నాయుడు, వరుణ్ కుమార్, డీజీ దన్‌పాల్, సర్వన్ కుమార్, మంజూష్, వెంకట రమణ, భువనచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగయువతను మోసం చేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం!



పార్వతీపురం (చైతన్యరథం) నవంబరు 21: మన్యం కలెక్టరేట్ ముందు తెలుగుదేశం నాయకులు, తెలుగుయువత నాయకులు నిరసన తెలియజేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధికి కార్పోరేషన్ల ద్వారా రుణాలివ్వాలని, బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, జిల్లాలో పారిశ్రామిక క్యారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ నిశాంత్‌కి వినతి పత్రం అందజేశారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కడ జగన్‌రెడ్డీ?

● విజయవాడలో ఆందోళన చేపట్టిన తెలుగుయువత



విజయవాడ (చైతన్యరథం) నవంబరు 21: తాను అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానని, ఏటా డీఎస్సీ ద్వారా లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల్ని నిండా ముంచేశారని తెలుగుయువత విజయవాడ పార్లమెంటు అధ్యక్షుడు షేక్ నాగుర్ వలి మండిపడ్డారు. నిరుద్యోగుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో జిల్లా కలెక్టర్‌కు తెలుగుయువత ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. 2019 నుండి ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎక్కడా కూడా ప్రభుత్వ ఉద్యోగాల కల్పన గాని, పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు గాని, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడం గాని జరగలేదు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం జనవరి మాసంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇంత వరకు ఎందుకు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నూతల పాటి నాగభూషణం మాట్లాడుతూ... టీచర్ పోస్టులు భర్తీ చేస్తానని చెప్పి ఎక్కడా కూడా ఆ ఊసే ఎత్తకపోవడం అత్యంత దయనీయం అన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు కార్పొరేషన్ ద్వారా ఇన్నోవా కార్లు వంటివి సమకూర్చి, నిరుద్యోగ భృతి వంటి పథకాన్ని తీసుకొచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడేదనన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు షేక్ నాగుర్ వలి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం, రాష్ట్ర తొలి యువత అధికార ప్రతినిధి సజ్జా అజయ్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు బొబ్బురి శ్రీనివాస్ చౌదరీ, పార్లిమెంట్ అధికార ప్రతినిధి తన్నీరు అజయ్, పార్లిమెంట్ అధికార ప్రతినిధి మైలపల్లి రాజు, విజయవాడ పశ్చిమ తెలుగు యువత అధ్యక్షుడు రాళ్ల పిల్ల మాధవ, విజయవాడ పశ్చిమ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పెన్మత్స వర్మ, తిరువూరు తెలుగు యువత అధ్యక్షుడు పిట్టా చైతన్య, విజయవాడ తూర్పు యువత అధ్యక్షుడు కర్రి రాజేష్,తిరువూరు నియోజవర్గ ప్రధాన కార్యదర్శి బొల్లినేని నాగేంద్ర కుమార్, తిరువూరు నియోజవర్గ కార్యనిర్వాహణ కార్యదర్శి కోట నరేష్, తిరువూరు తెలుగు యువత కార్యదర్శులు మాదాసు సాయిరామ్, శ్యామ్, తిరువూరు మండల తెలుగుయువత అధ్యక్షుడు బుడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు దొడ్డ కృష్ణమోహన్, విసన్నపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు రుద్రపాటి మణిరాజ్, ప్రధాన కార్యదర్శి గామాసు ముత్తయ్య, కుప్పిలి నాగబాబు, గార్లపర్తి బ్రహ్మారెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును విమర్శించే స్థాయి వైసీపీ నేతలకు లేదు



గుంతకల్లు (చైతన్యరథం) నవంబరు 21: ఇటీవల చంద్రబాబుపై ఘాటు వ్యాఖ్యలు చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని గుంతకల్లు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు ఆర్.జితేంద్ర గౌడ్ వ్యాఖ్యానించారు. చంద్రబాబుపై విమర్శలు చేసే అర్హత మీకుందా? ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి ఎలా ఆడిస్తే రాష్ట్రం మొత్తం ఎమ్మెల్యేలు అలా ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై వైసీపీ నేతలు విమర్శలు చేయడం తగదని, అంతే కంటే ఎక్కువగానే తాము కూడా విమర్శలు చేయగలమన్నారు. ఎవరూ ఎన్ని కుట్రలు పన్నిన ఎన్ని కుతంత్రాలు చేసిన ఈసారి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్.పవన్ కుమార్ గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేష్, మాజీ ఎంపీపీ రాయల రామయ్య, బిసి సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కేశప్ప, ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జింకల జగన్నాథ్, తలారి మస్తానప్ప, బండారు రామన్న చౌదరి, ఆటో ఖాజా, నందీశ్వర్, రాష్ట్ర కార్యదర్శి కురుబ సురేష్, గోపాల్, భూసి, రంజాన్, ఫ్రూట్ మస్తాన్, ఫజులు, చంద్రన్న, వెంకటేష్, గోవర్ధన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల్ని నయవంచనకు గురిచేసిన జగన్‌రెడ్డి

● రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో నిరసన



గుంటూరు (చైతన్యరథం) నవంబరు 21: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు ,మైనార్టీ యువతకు స్వయం ఉపాధికి కార్పోరేషన్ల ద్వారా రుణాలివ్వాల్సిందే నిరుద్యోగలోకాన్ని నయవంచనకు గురిచేసిన పాపం వైసీపీదేనని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు,మైనార్టీ యువతకు స్వయం ఉపాధికి కార్పోరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వాలని, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, జిల్లాల వారీగా పారిశ్రామిక క్యారిడార్ ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్ళ నుండి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేవు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణాలు లేవని జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు,మైనార్టీ కార్పొరేషనలను నిర్వీర్యం చేయడమే గాక కనీసం ఆయా కార్పొరేషన్ల చైర్మన్లకు డైరెక్టర్లకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో 15లక్షల కోట్లకు ఎమ్‌వోయూలు కుదుర్చుకొని 34 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రణాళికలు రూపొందించటమే కాక. 5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ 2019 నుండి ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎక్కడా కూడా ప్రభుత్వ ఉద్యోగాల కల్పన గాని, పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు గాని, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడం గాని జరగలేదన్నారు. ప్రభుత్వం కార్పొరేషన్లను నిర్వీర్యం, చేసి చార్టెడ్ ఫ్లైట్లో డబ్బులు తరలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిది కె ఎమ్ ఈ హుస్సేన్,షేక్ చిన్న బాజీ,ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు,జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా,జిల్లా అంగన్వాడీ డ్వాక్రా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి లామ్ నవమి ,శివజ్యోతి,జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు కొల్లిమర్ల రాము గుత్తికొండ కిరణ్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ షకూర్,సింగ్ గోపి,తప్పెట్ల ప్రదీప్ చంద్, జిల్లా ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు, కార్యదర్శి మచావరపు దాసు, మంగళగిరి తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్ పత్తిపాడు నియోజవర్గ అధ్యక్షులు నాగిశెట్టి నాగరాజు, తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు షేక్ ఆఫ్రోజ్, గుంటూరు పశ్చిమ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఉంగుటూరు దర్మరావు, ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, తూర్పు నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి దాసరి మస్తాన్‌రావు, ఉపాధ్యక్షులు ఎస్ డి జిలాని,కార్యనిర్వాహక కార్యదర్సులు దొడ్ల రాజేష్,రేఖ పవన్, టిఎన్టియూసి జిల్లా అధికార ప్రతినిది గుంటి సతీష్, గుంటూరు తూర్పు ఎస్సి సెల్ అధ్యక్షులు ఆదమ్,మేడికొండూరు మండల తెలుగుయువత అధ్యక్షులు మానుకొండ బ్రహ్మాజీ, మాజి తెలుగుయువత అధ్యక్షులు సొపాటి రత్నం,కామినేని రామచంద్ర,తెలుగుయువత నాయకులు వినోద్, చిక్కాల శివ ,బుల్లా కుమార్ బాబు,చేబ్రోలు కిరణ్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.

# తిరుపతిలో పోలీసుల ఓవర్ యాక్షన్

● శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన వారిపై జులుం



తిరుపతి (చైతన్యరథం) నవంబరు 21: తిరుపతిలో పోలీసులు ఓవర్ యాక్షన్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేవడుతున్న తెలుగుయువత నేతల్ని పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం తెలుగు యువత ఆధ్వర్యంలో కలెక్టరేట్ల వద్ద నిరసన చేపట్టిన వారిని పోలుసులు అడ్డుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా ఉపాధి కల్పించాలని - ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయాలని - అన్ని జిల్లాల్లో పరిశ్రామిక కారిడార్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల తీరును ఎండగుడుతూ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆధ్వర్యంలో మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేందుకు సైతం పోలీసులు అనుమతి ఇవ్వలేదు.

## యనమల శివరామకృష్ణన్ ఆధ్వర్యంలో తెలుగుయువత ఆందోళన

● నిరుద్యోగుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి



కాకినాడ (చైతన్యరథం) నవంబరు 21: నిరుద్యోగులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని, పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కాకినాడలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద తెలుగుయువత నాయకులు, టీడీపీ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శివరామకృష్ణన్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధికి కార్పోరేషన్ల ద్వారా రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు జిల్లాల వారీగా పారిశ్రామిక క్యారిడార్ ఏర్పాటు చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో వచ్చిన హామీ మేరకు 2,35,000 ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయాలని ,డీఎస్సీ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు వనమాడి మోహన్ వర్మ, తెలుగు యువత రాష్ట్ర నాయకులు గాది శివరామకృష్ణ, కాకినాడ సిటీ తెలుగు అధ్యక్షులు చింతలపూడి రవి, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వియ్యపు శివ, చంద్రశేఖర్ ఇతర తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా తెలుగుయువత ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



పల్నాడు (చైతన్యరథం) నవంబరు 21: ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కార్పొరేషన్ ద్వారా రుణాలివ్వాలి. బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. జిల్లాల వారీగా పారిశ్రామిక క్యారిడర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్‌కి టీడీపీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత గంగయ్య, పొనుగోటి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, కుర్రి శివారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, శివ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడు సైదా, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు చిన్న బోయిన రాఘవ, నరసరావుపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పెద్దకూరపాడు నియోజవర్గ అధ్యక్షుడు సాగర్ బాబు, జిల్లా కార్యనిర్వా కార్యదర్శి కరుణాకర్ మరియు తెలుగు యువత నాయకులు వినతి పత్రం అందించారు.

# జనానికి భయపడుతున్న జగన్‌రెడ్డి

● పరదాలమాటున తిరగడానికి సిగ్గనిపించడం లేదా?

● జగన్‌రెడ్డిపై గద్దె రామోమ్మహన్‌రావు మండిపాటు



విజయవాడ (చైతన్యరథం) నవంబరు 21: గతంలో అనేకమంది ముఖ్యమంత్రులుగా రాష్ట్రాన్ని పరిపాలించారని, వారంతా కూడా ప్రజలలోకి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిపాలిస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మాత్రం పరదాలమాటున దాక్కొని పరిపాలన కొనసాగిస్తున్నారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ విమర్శించారు. సోమవారం ఉదయం 13వ డివిజన్ జె.డి.నగర్ నగర్ ఏరియాలో శాసనసభ్యులు గద్దె రామమోహన్ పర్యటించారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం రూ.30 వేలు విలువ చేసే తోపుడు బండి, రిక్షా బండిని అందజేశారు. అనంతరం డివిజన్ పార్టీ కార్యాలయంలో డివిజన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటిస్తే ఆ ప్రాంతంలో రోడ్డుకిరువైపులా ఉన్న షాపులను మూసివేస్తూ, పరదాలు కట్టించి పరదాల మధ్యనే తిరుగుతున్నారన్నారు. జగన్ ప్రజలలోకి వచ్చేందుకు ఎంతగానో భయపడుతున్నారన్నారు. మన సమస్యలు వినని జగన్ సభలకు మనమెందుకు వెళ్ళాలని ప్రజలు వెళ్ళడం లేదని, దాంతో జగన్ నిర్వహించే సభలకు రావాలంటూ డ్వాక్రా మహిళలకు కొన్ని ఆంక్షలు విధించి, బెదిరించి బస్సుల్లో తరలిస్తున్నారన్నారు. బస్సుల్లో డ్వాక్రా వారిని, అంగన్ వాడీ వారిని తరలించేందుకు జగన్ పర్యటించే ప్రాంతంలోని కాలేజీలు, స్కూల్ను బలవంతంగా మూయించి, విద్యార్థులకు సెలవులు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. రోడ్డు వెంబడి వ్యాపారులను సైతం ఇబ్బంది పెట్టి మూసివేయడం వల్ల దానిపై ఆధారపడిన వారందరికీ కూడా ఆ రోజు ఉపాధి నిర్వీర్యమై ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు బండి బాలయోగి, వేములపల్లి శ్రీనివాస్, షేక్. నాగూర్, శ్రీనివాస్, రవికిరణ్, గద్దె రమేష్, నాగరాజు, బావరాజు నాని, ఋషి, లోకేశ్వరరావు, గన్నే బోస్, కోట అయ్యప్ప. చిట్టా నిర్మల, శాంతి సాయి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క చాన్స్ పేరుతో నిండా ముంచిన జగన్‌రెడ్డి



ఏలూరు (చైతన్యరథం) నవంబరు 21: ఒక్క చాన్స్ అని చెప్పి ప్రజలను జగన్‌రెడ్డి నిలువునా ముంచేశారని, నిత్యం ప్రజలపై భారాలు, పన్నులు వేస్తూ ప్రజల్ని పీక్కుతింటున్నారని ఏలూరు టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉంగుటూరు మండలం గోపీనాథపట్నంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనలేని ఈ అసమర్థ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలన్నారు. ఒకవైపు వాతావరణ ఇబ్బందులు పెడుతున్నా... తుపాను హెచ్చరికలు ఉదయం చిరు జల్లులతో రైతులను కంటి మీద కునుకులేకుండా చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. ఎక్కడికక్కడ ధాన్యం రాసులు చేసి ఎవరు కొంటారా అంటూ రైతులు ఎదురు చూస్తున్నారు. ఆర్బీకెలు క్రియాశీలకంగా లేకపోవడం రోజుకో విధివిధానలతో ఆర్బీకేలో పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. గతంలో తోలిన ధాన్యానికి పాత బకాయిలు ఇవ్వకుండా వరి రైతులను నట్టేట ముంచిన జగన్‌రెడ్డి, పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేకపోతున్నా దద్దమ్మ జగన్ రెడ్డి అంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాతూరి విజయ్, రెడ్డి సూర్యచంద్ర రావు, నల్లా ఆనంద్, ఇమ్మణి గంగాధర్, కడియాల రవిశంకర్, సప్పా వీరబాబు, రాందే రాజారావు, బొమ్మిడి అప్పారావు, పొన్నం బుజ్జి, ఆకుల రమేష్, అబ్బిరెడ్డి రాజు, నేకూరి ఆశీర్వదం, మన్నే పోతురాజు, చదలవడ కాంతారావు, అల్లాడి వాసు, దాసరి రాజశేఖర్, గద్దె మంగేష్, గోతం రామారావు, మలకలపల్లి సుధాకర్, ఆకుల ఆంజయ్యా, దూలపల్లి సోమరాజు, ప్రశాంత్, బాలాజీ, పుట్ట కుమార్, బేర పెద్దిరాజు, గంటా ఆంజనేయులు,పత్స వంశీ,ఇండేటి రాజు, గంటా గోపి చెరుకూరి హేమంత్,చెరుకూరి మురళి, చెరుకూరి సాయి రామకృష్ణ, కుడప సాయిసురేష్, కొరపాటి రాజు, గంటా ప్రసాద్, మైనం సత్యనారాయణ, కొరపాటి ఏడుకొండలు, ఆనంద్, పల్లి ధనయ్య తదితర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలు వెంటనే అందించాలి

● నూజివీడులో ముద్దరబోయిన డిమాండ్



నూజివీడు (చైతన్యరథం) నవంబరు 21: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు పరచలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం అని నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు పట్టణం ఐదో వార్డులో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సభలో తాను ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రతి పేదవారికి నివాస గృహాలను పూర్తి ఉచితంగా నిర్మించి అందించాలన్నారు. అదే విధంగా టిడ్కో గృహాలను సైతం ఒక్క రూపాయికి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానన్న జగన్‌రెడ్డి తన హామీకి అనుగుణంగా పెట్టుకో గృహాలను తక్షణ పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. మూడున్నర సంవత్సరాలలో అప్పులు పాలైన లబ్ధిదారులు కు ఉపశమనం కలిగించాలని ఈ ప్రభుత్వానికి ఉంటే టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పూర్తి ఉచితంగా అందివాలిలన్నారు అదేవిధంగా లబ్ధిదారుల వాటాగా మూడున్నర సంవత్సరాల క్రితం కట్టిన నగదుకు సంబంధించి వడ్డీతో సహా లబ్ధిదారుల వాటాను వెనక్కి ఇవ్వాలన్నారు. బ్యాంకుల నుండి లబ్ధిదారుల పేరుతో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలన్నారు. ఇప్పటివరకు టిట్కో గృహాలపై రాష్ట్ర ప్రభుత్వం పేరుతో స్థానిక శాసనసభ్యులు మూడు రకాల పత్రాలను లబ్ధిదారులకు ఇచ్చారని అయితే నేటికీ గృహాలను మాత్రం లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. తక్షణం పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నూజివీడు పట్టణంలో పారిశుద్ధ పరిస్థితి నానాటికి దారుణంగా మారుతుందని వార్డుల వారీగా పారిశుద్ధం పెరుగుదలకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని దాదాపు నెల రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్‌కు సూచించిన చర్యలు శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్, వీర కుమార్, వార్డు ప్రెసిడెంట్ మేకల రఘు, ప్రధాన కార్యదర్శి బొందిలి జయ ప్రతాప్ సింగ్, ఉపాధ్యక్షులు బొందిలి పీతాంబర్ సింగ్, కార్యదర్శి పగడాల శ్రీనివాసరావు, బొబ్బిలి రామకృష్ణారావు, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ కమిటీ సభ్యురాలు గొల్లు దుర్గ దేవి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండ శ్రీనివాసరావు, కౌన్సిలర్ దాసరి స్వామి, యార్లగడ్డ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ కందిపల్లి చెన్నారావు, పాదం సత్యనారాయణ, వేమూరి కృష్ణ, యనమదల నాని, కొణతం శ్రీను, జీవి రామారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, వేమారెడ్డి రామరాజు, రాయి రంగారావు, చీపు రాంప్రసాద్, కండోజి, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, ఆలూరి నాగేశ్వరావు, తేనేటి కిరణ్, వేమూరి వెంకట కృష్ణ, పందేటి వెంకటేశ్వరరావు, రవి బాబు, మారాడా దుర్గారావు మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలి పత్తివిత్తనాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి



గుంతకల్లు (చైతన్యరథం) నవంబరు 21: గుంతకల్లు నియోజకవర్గం, పామిడి మండలం, గజారాం పల్లి గ్రామంలో తులసి, నూజివీడు, అకిరా ఇలా 7 కంపెనీల నాసిరకమైన పత్తి విత్తనాలు వలన పంట దిగుబడి తగ్గిపోయి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి లేని పక్షంలో రైతులతో కలిసి నష్ట పరిహారం ఇచ్చే వరకు తెలుగు రైతు కమిటీ రైతుల తరపున పోరాటం చేస్తామని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు జీవనాథరెడ్డి,తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు శివాసాంబిరెడ్డి, అధికార ప్రతినిధి రాంగోపాల్ రెడ్డి, తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుంటుపల్లి హరిబాబు, గుంతకల్లు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మారుతి వరప్రసాద్ రెడ్డి, మండల తెలుగు రైతు నాయకులు సంజీవరెడ్డి మరియు తెలుగు రైతు కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నడం జరిగింది.

## ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలి : వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం) నవంబరు 21: రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు పంటను అమ్ముకునేందుకు ప్రయత్నించగా ఆర్‌బీకేలు సరిగ్గా పనిచేయడం లేదనే సాగుచూపించడాన్ని ఆయన ఖండించారు. వల్లూరి సొసైటి వద్ద రైతులు చేపట్టిన దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారుకలు ఫోన్ చేసి ధన్యాం కొనుగోలు చేయాలని, వల్లూరు లోనే కాకుండా మిగత అన్ని ధాన్యం కేంద్రాలలో కొనుగోలు చేయుటకు ఆన్లైన్ స్పీడప్ చేయాలని సూచించారు. అరుగాలం కష్టపడిన పండించిన ధాన్యం చేతికి వచ్చే సమయానికి వాతావరణం కూడా అనుకూలంగా లేదని అలాంటి పరిస్థితిలో ఆన్లైన్ కూడా అవ్వకుంటే ఆ రైతుల పరిస్థితి ఏమిటని అధికారులను ప్రశ్నించారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేసేలా సర్వర్ స్పీడప్ చేసి ఆన్లైన్ అయ్యేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేకి జగన్‌రెడ్డి : జ్యోతుల నవీన్

### • పాదయాత్రకు సంఘీభావం తెలియజేసిన రాజనగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, వంతల రాజేశ్వరి



గోకవరం (చైతన్యరథం) నవంబర్ 21: నాలుగో రోజు పాదయాత్రకు రాజా నగరం శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, రంపచోడవరం మాజీ శాసనసభ్యురాలు వంతల రాజేశ్వరి సంఘీభావం తెలియజేసి నవీన్‌తో కలిసి తంటి కొండలో పాదయాత్ర నిర్వహించారు. రైతులకు డ్రిప్ సబ్సిడీ ఎత్తివేసి ఎరువులు పురుగు మందులు విత్తనాల ధరలు పెంచేసి రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరితాళ్లు బిగించినట్టుగా పరిపాలిస్తున్న ఈ జగన్మోహన్ రెడ్డి రైతు వ్యతిరేక ముద్ర వేసుకున్నాడని రైతులకు 12,500 ప్రతి సంవత్సరం బ్యాంక్ అకౌంట్ లో వేస్తానని 6000 రూపాయలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నాడని గోకవరం మండలంలో నాలుగో రోజు సాగుతున్న పాదయాత్రలో ఆయన ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మంగరాతు రామకృష్ణ, కన్నబాబు, ఉంగరాల రాము, బదిరెడ్డి అచ్చన్న దొర, బదిరెడ్డి బాబీ, మలిరెడ్డి వెంకట శ్రీధర్( సిరి) నాగం వెంకటపతి, బదిరెడ్డి రవి, గద్దం బాబు, తొట్ట వెంకటపతి, కోశెట్టి అలవాల రాజు, ఉంగరాల గణేష్, ఎస్. బాబు, పోసిన ప్రసాద్, బత్తుల సత్తిబాబు, సలాపు నలమహారాజు, రాయవరపు శ్రీను, గల్లా రాము, గల్లా కృష్ణ, కోన శివ నాయుడు, పిల్ల అర్జున్ సారధి, చింతల రామకృష్ణ, కొంగరపు రాజు, మండిగ బాలాజీ, మండిగ గంగాధర్, పైడిపాల సత్తిబాబు, వెలిశెట్టి శ్రీనివాసరావు, నారా ప్రసాద్, బాదంపూడి ప్రకాష్, సత్యం పెద్దబ్బులు, అధిక సంఖ్యలో గోకవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీని నిలబెట్టుకోలేని వ్యక్తి జగన్‌రెడ్డి

### • జమ్మలమడుగులో భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

జమ్మలమడుగు (చైతన్యరథం) నవంబరు 21: జగన్‌రెడ్డి ఎన్నికల సమయంలో జమ్మలమడుగు నియోజకవర్గంలో పర్యటిస్తూ శనగ పండించే రైతులు అధికంగా ఉన్నారని, వారికి శనగ రేటు కింటాకు 6000 రూపాయల మద్దతు ధరను కల్పిస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు ఆ హామీని నిలబెట్టుకోలేకపోయారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం మండలం దానవలపాడు పంచాయతీ పరిధిలోని, శేషారెడ్డి పల్లె( బూత్ నెంబర్ : 88 ) గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. తాను అధికాంరలోకి రావడం కోసం జనానికి మాయమాటలు చెప్పిన జగన్‌రెడ్డి కడపలో ఉక్కు పరిశ్రమను నెలకొల్పుతామని హామీ ఇచ్చి ఇంత వరకు అమలు చేయలేదన్నారు. అభివృద్ధిపై సూచనలు ఇస్తున్న ప్రతిపక్ష నాయకులపై ప్రతిదాడులు చేస్తూ అక్రమ కేసులను బనాయిస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేయాలన్నా ఆలోచనలో ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైందన్నారు. ఇటువంటి సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి... జమ్మలమడుగులో తనను ఎమ్మెల్యే, చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి,



జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, కిరణ్ రాయల్, చిన్న గురువి రెడ్డి, గురు శేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, పుల్లారెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, ముని రెడ్డి, పెద్ద ఓబుల్ రెడ్డి, గురుశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కోక్ నాగేశ్వర్ రెడ్డి , రఫీ, చంద్ర యాదవ్, శ్రీధర్ రెడ్డి, నెల్సన్ కుమార్, భాష, ఓబులేసు, దస్తగిరి, ఐజయ్య, దాదాపీర్, మునిస్వామి, ప్రశాంత్, ఓబులేసు, దస్తగిరి, సరస్వతి, సురేష్, అనిల్, స్వరూప్, సత్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం టీడీపీతోనే సాధ్యం

### • చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం) నవంబరు 21: నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన నాటి నుంచి బలహీన వర్గాలు తెలుగుదేశంతోనే ఉన్నారని, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం టీడీపీతోనే సాధ్యం అయిందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కోట నాయక్, జిల్లా ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు మేఘవత్ శ్రీను నాయక్‌లు నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఎస్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధిగా కాంద్రతి సాంబయ్య, నరసరావుపేట నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షులుగా సింహాద్రి గంగాధర్, పట్టణ ఎస్టీసెల్ అధ్యక్షులుగా నంబురి వెంకట్రావు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు వెన్న బాలకోటిరెడ్డి, సంఘం డైరీ మాజీ డైరెక్టర్ మక్కన ఆంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమిరామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి మన్నన్ షరీఫ్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మాబు, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు బడే బాబు,లీగల్ సెల్ నాయకులు అదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



దెందులూరు (చైతన్యరథం) నవంబరు 21: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు.. దంచుడే దంచుడు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరల పెంపుతోపాటు చెత్త పన్ను, ఇంటి పన్ను తదితరాల పేరుతో ప్రతి కుటుంబం నుంచి ఏడాదికి కనీసం లక్ష రూపాయిలు దోచుకుంటోందని ఆరోపించారు. సోమవారం పేదవేగి మండలం రామసింగవరంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ చార్జీలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశాడని ధ్వజ మెత్తారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెట్టడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమిటని ప్రశ్నించారు. చార్జీలు, ధరలు తగ్గించే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.


'అప్పు'డే దాటేసారు!
ఏడాది మొత్తం ఏపీ చేద్దామనుకున్న
అప్పు రూ.48,724.12 కోట్లు
కానీ ఆరునెలల్లోనే రూ.49263.34 కోట్ల
అప్పు చేసి హద్దు దాటేసారు
అప్పుల్లో నంబర్ 1
రుణభారం
ఆర్థిక సంవత్సరం
మొత్తం ప్రతిపాదిత రుణం
ఆరు నెలల్లోనే వినియోగం
బడ్జెట్‌లో చూపని రుణాలు రూ.వేల కోట్లలో..
జగన్ రెడ్డి
అప్పుల రికార్డు
ఇది